సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com
18వ వసంతంలోకి...
ఖమ్మం
భద్రాద్రి కొత్తగూడెం
గురువారం 13, ఫిబ్రవరి 2025 8 పేజీలు

## యువత అందివచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి

- వృత్తి నైపుణ్యాలు పెంపొందించుకోవాలి
- ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి రాహుల్
- నిరుద్యోగ గిరిజన యువతీ, యువకులకు స్వయం ఉపాధి పథకాలపై కౌన్సిలింగ్

3లో





# చికెన్ ప్రియులకు భారీ షాక్!

- చికెన్ తింటే ఖతమే?
- హెచ్ పిఏఐ వ్యాధి వ్యాప్తి చెందకుండా ప్రభుత్వం ఉత్తర్వులు.
- జీవోను జారీ చేసిన తెలంగాణ ప్రభుత్వం.
- కిలో ధర రూ 220 నుండి రూ 160లకు.
- చికెన్ వ్యాపారస్తులకు మరో ఎదురు దెబ్బ.

పినపాక, సూర్య (మేజర్ న్యూస్)- తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం హెచ్‌పిఏఐ వ్యాధి వ్యాప్తి చెందకుండా ఉండాలనే ఉద్దేశంతో ఉత్తర్వులు జారీ చేసింది. పండుగ వచ్చినా. పబ్బం వచ్చిన.. ఆదివారం వచ్చిన... దోస్తులతో కలిసి దావత్ చేసుకుందాం అనుకున్న చికెన్ ముక్క లేనిది ముద్ద దిగదు. వేలాదిమంది కోళ్ల పరిశ్రమపై ఆధారపడి జీవనం కొనసాగిస్తున్నారు. పార్టీ యజమానులతో పాటు చికెన్ సెంటర్లు కూడా ఈ వ్యాపారంతో లక్షల కొద్ది వ్యాపారాలు చేస్తున్నారు. కానీ గత కొన్ని రోజులుగా చికెన్ తింటే ఖతమేనని ప్రచారం జరుగుతుంది. దీంతో చికెన్ ధరలు ఒక్కసారిగా పడిపోయాయి. కిలో రూ 220 ఉన్న చికెన్ ప్రస్తుతం రూ 160 లకు పడిపోయింది. మరో కొన్ని రోజుల్లో ధర ఇంకా పడిపోయే అవకాశాలు స్పష్టంగా కనబడుతున్నాయి.

2లో



## వృద్ధురాలిని బంధించి 18 తులాల బంగారం అపహరణ

వైరా టౌన్(సూర్య న్యూస్) : స్థానిక మున్సిపాలిటీ సుందరయ్య నగర్లో శీలం యుగంధర్ రెడ్డి నివాసంలో పట్టపగలు ఒంటరిగా ఉన్న వృద్ధురాలు పై దొంగలు దాడి చేసి చోరీకి పాల్పడ్డారు. కారులో వచ్చిన నలుగురు యువకులు ఇంట్లో ఒంటరిగా ఉన్న వృద్ధురాలు వెంకట్రావమ్మను (65) సర్వే పేరుతో వివరాలు అడుగుతూ ఇద్దరు యువకులు ఆమె చేతులు కాళ్లు కట్టేసి అరవకొండ మూతికి స్టిక్కర్ వేసి దొంగలు చోరీకి పాల్పడ్డారు. అనంతరం ఇంట్లో బీరువాలో దాచి ఉంచిన 15 లక్షల రూపాయల విలువైన 18 తులాల బంగారు నగలు చోరీ చేసి కారులో పరారయ్యారని బాధితురాలు తెలిపింది.కుమారుడు శీలం యుగంధర్ రెడ్డి ఉద్యోగరీత్యా కొత్తగూడెం వెళ్ళాడు.

2లో



## జీళ్ళచెరువులో శ్రీవారి “కళ్యాణం.. వైభోగం..”

- అంగరంగవైభవంగా శ్రీ వెంకటేశ్వర స్వామి తిరు కల్యాణం
- వేడుకలో పాల్గొన్న దయాకర్ రెడ్డి, బాలసాని, స్వర్ణకుమారి, శ్రీనివాస్ రెడ్డి
- కనులారా తిలకించిన వేలాది మంది భక్తులు
- అన్నదానం ప్రారంభించిన దయాకర్ రెడ్డి

కూసుమంచి సూర్య మేజర్ న్యూస్ : కళ్యాణం.. కమనీయం..శ్రీనివాసుడి కళ్యాణం.. వైభోగం.. పద్మావతి సమేత శ్రీనివాసుడి కళ్యాణం కమనీయంగా జరిగింది. అభిజిత్ లగ్నం..దైవసుముహూర్తమున అర్చకుల అత్యంత వేదమంత్రోచ్ఛ ప్రవచనాలతో శ్రీ వెంకటేశ్వరుడి పరిణయం అత్యంత వైభోపేతంగా జరిగింది. ఈ వేడుకను వేలాది మంది భక్తులు కనులారా తిలకించు పునీతులయ్యారు.

2వ పేజీలో...





## ఆక్రమణలు తొలిగింపు... ఉద్రిక్తత...!

నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్ : మండలం లోని రాజేశ్వరపురం లో ఎస్సీ కాలనీ లో ఆక్రమణలను తొలిగించారు.వివరాలు ఇలా ఉన్నాయి. గ్రామంలోని ఎస్సీ కాలనీలో ఓ రహదారి లో ప్రభుత్వ స్థలం ను ఆక్రమించి బాత్రూమ్ ను నిర్మించారు. దీని వలన మంజూరైన సీసీ రోడ్డు ను కూడ వేయటానికి ఇబ్బందికరంగా మారింది. దీంతో స్థానికులు ఎంపీడీఓ కు ఫిర్యాదు చేశారు. స్పందించిన ఎంపీడీఓ ఆక్రమణలను తొలిగించాలని మండల పంచాయతీ అధికారి సి.హెచ్.శివ ను ఆదేశించారు.ఈ మేరకు బుధవారం పోలీసుల సహాయంతో ఆక్రమంగా నిర్మించిన బాత్రూమ్ ను తొలిగించారు.ఈ క్రమంలో బాధితులు అడ్డగించారు. పనులకు అడ్డు రావటంతో పోలీసులు జోక్యం చేసుకుని వారిని సముదాయించారు. ఎట్టకేలకు ఆక్రమణలు తొలిగించారు.

# చికెన్ ప్రియులకు భారీ షాక్!

మొదటి పేజీ తరువాయి

మరోవైపు గతంలో కోళ్లకు వచ్చిన బర్డ్ ఫ్లూ వల్ల రాష్ట్రంలో అనేకమంది పౌల్ట్రీ రంగా యజమానులు ఈ రంగంపై ఆధారపడి ఉన్న చికెన్ సెంటర్ల వ్యాపారులు తీవ్ర నష్టాల్లో కూరుకుపోయారు. దీంతో సాక్షాత్తు అప్పటి రాష్ట్ర ముఖ్యమంత్రి తో పాటు మంత్రులు కూడా స్వయంగా చికెన్ తిని ఎలాంటి రోగాలు రావని ప్రజలను నమ్మించడానికి రంగంలోకి దిగడంతో అప్పుడు సద్దుమణిగింది. ఇప్పుడు మరోసారి బర్డ్ ఫ్లూ..లాంటి వ్యాధి దాన్నే ఇప్పుడు హైలీ పేతోజెనిక్ ఆవియన్ ఇన్ఫూ యాంజ (హెచ్‌పిఏఐ) అనే నామకరణం చేశారు. ఈ వ్యాధితో వేలాది కోళ్లు చనిపోతున్నాయని ఆ వ్యాధి సోకిన చికెన్ తింటే మనుషులు తీవ్ర అనారోగ్యానికి గురవుతారని కొన్ని రోజులుగా వార్తలు వస్తున్న నేపథ్యంలో ప్రభుత్వమే బుధవారం జీవో జారీ చేయడంతో చికెన్ ప్రియులతో పాటు పౌల్ట్రీ రంగానికి పెద్ద దెబ్బ తగలనుంది.

### వ్యాధి పట్ల జాగ్రత్తగా ఉండాలని ప్రభుత్వం జీవో జారీ

ఈ వ్యాధితో చనిపోతున్న కోళ్లను పౌల్ట్రీ యజమానులు పూడ్చివేయడానికి జాగ్రత్తలు వహించాలని అన్ని జిల్లా కలెక్టర్లకు ఎనిమల్ అండ్ హస్బండరీ శాఖ ఆధ్వర్యంలో మంగళవారం ప్రభుత్వం జీవో జారీ చేసింది. దీంతో రాష్ట్రవ్యాప్తంగా పౌల్ట్రీ రంగం మరోసారి ప్రమాదంలో పడే సూచనలు స్పష్టంగా కనిపిస్తున్నాయి.

# వృద్ధురాలని బంధించి 18 తులాల బంగారం అపహరణ

మొదటి పేజీ తరువాయి



కోడలు ప్రైవేట్ స్కూల్లో టీచర్ గా విధులు నిర్వహిస్తున్నారు. ఇంట్లో ఒంటరిగా ఉన్న వృద్ధురాలని ఆసరా చేసుకున్న దొంగలు సర్వే పేరుతో వివరాలు అడుగుతూ ఆమెపై దాడికి పాల్పడ్డారు. మధ్యాహ్నం సమయంలో ఇంటికి వచ్చిన కోడలకు చోరీ సంఘటన తెలుసుకొని స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. సంఘటన స్థలాన్ని ఏసిపి రహమాన్,సిఐ సాగర్,ఎస్సై వంశీకృష్ణ భాగ్యరాజు పరిశీలించి కేసు నమోదు చేశారు.

# ఇల్లందులో ముత్తూట్ మినీ సంస్థ ప్రారంభం





**ఇల్లందు సూర్య (మేజర్ న్యూస్)–** ఇల్లందు మండల కేంద్రం జగదాంబ సెంటర్ నందు ముత్తూట్ మినీ బ్రాంచీని ఆ సంస్థ తెలంగాణ రాష్ట్ర అధికారి మదన్ రాజ్, జోనల్ మేనేజర్ సంతోష్ కుమార్, రీజినల్ మేనేజర్ నాగరాజు, అడ్మిన్ జూపల్లి అశోక్ తో కలిసి బుధవారం నాడు ప్రారంభించారు. ఈ సందర్భంగా సంస్థ అధికారులు మాట్లాడుతూ మండల ప్రజల సౌకర్యార్థం ముత్తూట్ మినీ బ్రాంచ్ ను ప్రారంభించామని, ప్రజలు సంస్థ సేవలను సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు. అనంతరం జగదాంబ సెంటర్ లో ఉన్నటువంటి ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు ఉచితంగా స్కూల్ బ్యాగులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ సిబ్బంది కొత్తగూడెం బ్రాంచ్ మేనేజర్ సత్యనారాయణ, వ్యాపారవేత్తలు, ప్రజలు పాల్గొన్నారు.

# క్వార్టర్స్ కౌన్సిలింగ్‌ను నిర్వహించిన సింగరేణి యాజమాన్యం.



**కొత్తగూడెం సింగరేణి,సూర్య(మేజర్ న్యూస్)–** కొత్తగూడెం ఏరియాలోని ఎన్ సి డబ్ల్యు ఏ ఉద్యోగులకు క్వార్టర్స్ కౌన్సిలింగ్ ను బుధవారం నిర్వహించారు. క్వార్టర్స్ కౌన్సిలింగ్ కు 84 మంది ఉద్యోగులు దరఖాస్తులు చేసుకున్న గా వారి అర్హత, కేటగిరి, పదవిని బట్టి పూర్తి పారదర్శకతతో వారికి క్వార్టర్స్ ను కౌన్సిలింగ్ ను నిర్వహించి వారికి క్వార్టర్స్ ను కేటాయించటం జరిగింది. 84 దరఖాస్తులకు గాను 39 మంది వారి అర్హతకు తగిన క్వార్టర్స్ ను తీసుకోగా, 07 మంది కౌన్సిలింగ్ కి హాజరై క్వార్టర్స్ తీసుకోలేదు, 38 మంది కౌన్సిలింగ్ కు హాజరు కాలేదు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం కొత్తగూడెం ఏరియా ఏ.ఐ.టి.యు.సి బ్రాంచ్ సెక్రటరీ వి. మల్లికార్జున రావు, ఐ.ఎన్.టి.యు.సి వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్, డిజిఎం (పర్సనల్) బి. శివ కేశవరావు, ఇంచార్జ్ ఏరియా ఇంజనీర్ లక్ష్మణమూర్తి, ఇంచార్జ్ సివిల్ డిపార్ట్మెంట్ రాజారామ్, సీనియర్ పిఓ ఎం.మురళి, జి సంఘమిత్ర,ఆఫీస్ సిబ్బంది, సెక్యూరిటీ సిబ్బంది, క్వార్టర్స్ కౌన్సిలింగ్ కు హాజరైన ఉద్యోగులు పాల్గొన్నారు.

# జీళ్ళచెరువులో శ్రీవారి "కల్యాణం.. వైభోగం.."









మొదటి పేజీ తరువాయి

అనంతరం ఏర్పాటు చేసిన మహా అన్నదాన కార్యక్రమాన్ని ముఖ్య అతిథులు ప్రారంభించి, భక్త మహాశయులకు కళ్యాణ మహోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. అత్యంత వైభోపేతంగా జరిగిన ఈ కల్యాణ వేడుకలకు రాష్ట్ర నలుమూలల నుంచి వేలాది మంది భక్తులు తరలివచ్చి శ్రీ వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్నారు. కోరికలను తీర్చాలని వేడుకున్నారు. తమ మొక్కులను చెల్లించుకున్నారు.. దేవాలయ చైర్మన్ అంబాల వెంకటలక్ష్మి, లక్ష్మినారాయణ, దేవాలయ మేనేజర్ జగన్ మోహన్ రావు, జూనియర్ అసిస్టెంట్ మురళీ ఆధ్వర్యంలో భారీ ఏర్పాట్లు చేశారు.

### ఘనంగా ప్రారంభమైన బ్రహ్మోత్సవాలు..

తెలంగాణలోని చిన్న తిరుపతిగా పేరుగాంచిన కూసుమంచి మండలం జీళ్ళచెరువు శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో ఈనెల 28 నుంచి శ్రీవారి బ్రహ్మోత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. దేవాలయ పాలకమండలి, దేవదాయ శాఖ ఆధ్వర్యంలో శ్రీవారి బ్రహ్మోత్సవాలు వైభవంగా నిర్వహిస్తున్నారు. గడిచిన ఐదు రోజుల నుంచి బ్రహ్మోత్సవాలు వేదమంత్రోత్సవం నడుమ కొనసాగుతున్నాయి. బుధవారం ఉదయం నుంచి ప్రత్యేక పూజా కార్యక్రమాలను అర్చకులు నిర్వహిస్తున్నారు. ఉదయం ఏడు గంటల నుండి 8 గంటల వరకు నిత్యహోమం, బలిహరణం ప్రామోదిక ఆరాగింపు, హారతి, మంత్రపుష్పం, తీర్థ ప్రసాద వినియోగం, గోష్టి కార్యక్రమం జరిగింది. అనంతరం 10 గంటలకు అర్చకులు ఎదురుకోలు కార్యక్రమాన్ని భక్తిపార్వశంతో వేలాది భక్తుల నడుమ కొనసాగించారు. జానపద నృత్యం చేస్తూ ఎదుర్కోలు ఉత్సవాన్ని అర్చకులు జరుపించారు. ఈ వేడుకను భక్తులు కనులారా తిలకించారు.

### వైభవంగా శ్రీవారి కల్యాణం

శ్రీశ్రీశ్రీ త్రిదండి శ్రీమన్నారాయణ రామానుజ జీయర్ స్వామి వారి మంగళ శాసనముతో, శ్రీ పాంచరాత్ర ఆగమ ద్రావిడ వేద ప్రబంధ పారాయణాదులతో జీళ్ళచెరువు శ్రీనివాసుడి కళ్యాణం అంగరంగ వైభవంగా జరిగింది. అభిజిత్ లగ్నంలో దైవముహూర్తం మధ్యాహ్నం 12 గంటలకు పద్మావతి సమేత శ్రీనివాసుడి కళ్యాణ వేడుక అత్యంత వైభవంగా జరిపించారు. యాజ్ఞికులు వెలగలేటి రామానుజశార్యులు సహాయకులు చిలకమర్రి స్వామినాథ్, కిరణ్, వంశీ, రంగనాథ్, రంగ బాలాజీ వేధమంత్రోత్సవ నడుమ శ్రీవారి కల్యాణం జరిపించారు. ప్రధాన అర్చకులు చిలకమర్రి సీతారామానుజచార్యులు, అప్పలాచార్యులు, రాధాకృష్ణమాచార్యులు, జనార్ధన చార్యులు, వైభవంగా కళ్యాణ వేడుకలను జరిపించారు. వేలాదిమంది భక్తుల నడుమ సాగిన ఈ కళ్యాణ వేడుకలను భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. పదుల సంఖ్యలో దంపతులు పీఠలపై కూర్చొని స్వామివారికి పెళ్లి వేడుకను నిర్వహించారు.

### వేడుకలో హాజరైన ప్రముఖులు..

జీళ్ళచెరువు గ్రామంలో జరిగిన కళ్యాణ మహోత్సవ కార్యక్రమానికి రాష్ట్ర రెవిన్యూ గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి వ్యక్తిగత నాయకులు, ఖమ్మం క్యాంపు కార్యాల ఇంచార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి, కూసుమంచి క్యాంపు కార్యాలయం ఇన్చార్జ్ భీమిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ, రాష్ట్ర నాయకురాలు మద్దినేని బేబీ స్వర్ణకుమారి, నేలకొండపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నుపూసల సీతారాములు, సి డి సి చైర్మన్ ఎర్రబోలు సూర్యనారాయణ రెడ్డి మాజీ ఎంపిటిసి మాదాసు ఉపేందర్ హాజరయ్యారు. కల్యాణ వేడుకలో కూర్చొని పూజలు అనంతరం స్వామి దర్శించుకున్నారు. దేవాలయ పాలక చైర్మన్ వెంకట లక్ష్మి, పాలక సభ్యులు రైతు గాని శేఖర్ బాలబోయిన శ్రీనివాస్, రామడుగు నాగేశ్వరరావు, గుమ్మడిల్లి వెంకన్న, బెల్లం రామారావు, కత్తి రాధమ్మ స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు అతిథిలకు ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో కేవలం నుంచి కూసుమంచి నేలకొండపల్లి మండల నాయకులు మాదాసు ఉపేందర్, పెంద్ర అంజయ్య, కొండ శ్రీనివాసరావు, కంచర్ల జీవన్ రెడ్డి, చాట్ల పరశురాం, కనతాల నాగయ్య, నెల్లూరు భద్రయ్య, శాఖమూరి రమేష్, అంబాల లింగయ్య, అయితగాని నాగేశ్వరరావు, అయితగాని రాంగోపాల్,ఐ. ప్రభాకర్ తదితరులు హాజరయ్యారు.

### అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించిన దయాకర్ రెడ్డి

స్వామివారి కల్యాణ మహోత్సవ కార్యక్రమం సందర్భంగా జీళ్ళచెరువు గుట్టపై మహా అన్నదాన కార్యక్రమాన్ని నేలకొండపల్లి మండలం కొత్త కొత్తూరు గ్రామానికి చెందిన చెరువు సత్యనారాయణ రావు జ్ఞాపకార్ధంగా వారి సతీమణి స్వర్ణ కుమారులు చెరువు సందీప్ రావు –సాయి నిచ్చల దంపతులు ఏర్పాటు చేయగా ఖమ్మం క్యాంప్ కార్యాలయ ఇన్చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి, కూసుమంచి క్యాంప్ కార్యాల ఇంచార్జ్ భీమిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి ప్రారంభించారు. ఈ అన్నదాన కార్యక్రమం వేలాదిమంది భక్తులు పాల్గొన్నారు. అలాగే కూసుమంచి ఎస్సై నాగరాజు ఆధ్వర్యంలో పోలీస్ బందోబస్తు నిర్వహించారు. వాహనాలు రాకపోవులకు ఇబ్బంది కలగకుండా జాగ్రత్తలు తీసుకున్నారు. అలాగే దేవాలయ పాలకమండలి ఆధ్వర్యంలో భక్తులకు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చర్యలు తీసుకున్నారు.

# ఈ నెల 22,23 తేదీల్లో కోల్ ఇండియా స్థాయి అథ్లెటిక్స్ పోటీలు

### ఏర్పాట్లపై సమీక్షించిన జిఎం కవితా నాయుడు



**కొత్తగూడెం సింగరేణి. సూర్య (మేజర్‌న్యూస్)–** సింగరేణి కాలరీస్ కార్పొరేట్ ఏరియా ఆధ్వర్యంలో కొత్తగూడెం ప్రకాశం స్టేడియంలో ఈ నెల 22 , 23వ తేదీల్లో జరిగే కోల్ ఇండియా స్థాయి అథ్లెటిక్స్ ( మహిళా, పురుషుల) పోటీల నిర్వహణపై బుధవారము సింగరేణి ప్రధాన కార్యాలయ వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో జిఎం(పర్సనల్) వెల్ఫేర్, ఐఆర్, పిఎం కవితా నాయుడు కార్పొరేట్ ఏరియా ఈ,ఎం, సెక్యూరిటీ, సివిల్, ట్రాన్స్పోర్ట్, ఫైనాన్స్, పర్చేస్, ఫారెస్ట్ మరియు మెడికల్ డిపార్ట్మెంట్ల అధికారులతో చర్చించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 2024–25 ఆర్థిక సంవత్సరానికి కోల్ ఇండియా స్థాయి అథ్లెటిక్స్ (మహిళా, పురుషుల) పోటీలను సింగరేణి కార్పొరేట్ ఏరియా నిర్వహిస్తుందని, ఈ పోటీలకు కోల్ ఇండియా పరిధిలోని లోని మొత్తం 10 బొగ్గు సంస్థల జట్లు తలపడుతాయని తెలిపారు. కావున ఈ అథ్లెటిక్స్ పోటీల నిర్వహణకు కావలసిన ఏర్పాట్లు చేయాలని సంబంధిత కార్పొరేట్ ఏరియా ఈ, ఎం, సెక్యూరిటీ, సివిల్, ట్రాన్స్పోర్ట్, ఫైనాన్స్, పర్చేస్, ఫారెస్ట్ మరియు మెడికల్ డిపార్ట్మెంట్ల అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పాల్గొనే 10 బొగ్గు సంస్థల అథ్లెటిక్ క్రీడకారులు పాల్గొంటారని వారికి ఎటువంటి అసౌకర్యం కలుగకుండా ఏర్పాట్లు చేసి ఈ అథ్లెటిక్స్పోటీలను విజయవంతం చేయాలని అధికారులకు దిశా నిర్దేశం చేసి, తగిన సూచనలు సలహాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిఎం (ఈ,ఎం) సెంట్రల్ వర్క్ షాప్ ఎన్.దామోదర రావు, డిజిఎం(పర్సనల్) జి.రాజేంద్ర ప్రసాద్, డిజిఎం(సివిల్) పి.రాజశేఖర్, ఏసిఎంఓ కే.నాగరాజు, ఎస్ఓ టు జిఎం (సెక్యూరిటీ) జే. వేణు మాధవ్, ఎస్ఈ(ఈ, ఎం) రామ శేషయ్య, మేనేజర్(ఫారెస్ట్రి) ఆర్.బి. డేవిడ్ అభిలాష్, పర్సనల్ మేనేజర్ ముకుంద సత్యనారాయణ, పర్సనల్, ఈ,ఎం, సెక్యూరిటీ, సివిల్, ట్రాన్స్పోర్ట్, ఫైనాన్స్, పర్చేస్, ఫారెస్ట్, మెడికల్ డిపార్ట్మెంట్ల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## దుకాణల ఏర్పాటు కొరకై నేడు చిలకలగండి వద్ద వేలంపాట



**అశ్వారావుపేట, సూర్య (మేజర్‌న్యూస్)-** వినాయకపురం గ్రామ శివారులో వేంచేసి ఉన్న శ్రీ చిలకలగండి ముత్యాలమ్మ తల్లి దేవస్థానంలో నేడు వేలంపాట నిర్వహించనున్నట్లు ఆలయ కార్య నిర్వహణ అధికారి ఓ ప్రకటనలో తెలిపారు. ఆలయంలో జాతర మహోత్సవం పురస్కరించుకొని ది26.03.2025 నుండి 01.04.2025 వరకూ ఏడు రోజుల పాటు దుకాణాలు నిర్వహించుకునేందుకు ఈవేలం పాట జరుగుతుందని తెలిపారు. జాతరలో లడ్డు పులిహోర అమ్ముకొనుటకు, కొబ్బరికాయలు, పూజా సామగ్రి అమ్ముకొనుటకు, ఐస్ క్రీమ్ కల్‌డ్రింక్స్ అమ్ముకొనుటకు గాను దేవాదాయ శాఖ అధికారుల ఆదేశాలు మేరకు వారి సమక్షంలో 13వ తేదీ అనగా గురువారం మద్యాహ్నం 12.30 నుండి ఆలయ ఆవరణలో వేలం పాట జరుగుతుందని ఆసక్తిగలవారు దరావత్ సొమ్ము చెల్లించి వేలంపాటలో పాల్గొనాలని కోరారు.

## జెఇఇ మెయిన్స్ ఫలితాల్లో వికెడివి విద్యార్థి అత్యుత్తమ ర్యాంక్

**అశ్వారావుపేట సూర్య, (మేజర్‌న్యూస్) -** తాజాగా విడుదల కాబడిన జెఇఇ మెయిన్స్ ఫలితాల్లో స్థానిక వికెడివిఎస్ రాజు జూనియర్ కళాశాల విద్యార్థి అత్యుత్తమ ర్యాంక్ సాధించాడు. విద్యార్థి కొచ్చర్ల భగత్ జెఇఇ మెయిన్స్ మొదటి సెషన్ పలితాల్లో 91.6184 పర్సంటైజ్‌తో అత్యుత్తమ ర్యాంక్ సాధించడం జరిగింది. భగత్‌కు అత్యుత్తమ ర్యాంక్ రావడం పట్ల ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్‌తో పాటు అధ్యాపక బృందం సంతోషం వ్యక్తం చేయడంతో పాటు విద్యార్థిని అభినందించారు.

## శ్రామిక వర్గాల ప్రయోజనమం కోసమే సిఐటియు పనిచేస్తుంది



**అశ్వారావుపేట, సూర్య(మేజర్‌న్యూస్)-** ఉద్యోగ కార్మికుల సమస్యల కోసం, పాలకుల కార్మిక వ్యతిరేక విధానాలు నిరసిస్తూ అనునిత్యం శ్రామిక వర్గం ప్రయోజనాల కోసమే సిఐటియు పని చేస్తుందని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు పిట్టల అర్జున్ అన్నారు. వ్యవసాయ కళాశాల కాంట్రాక్ట్ కార్మికులు 30 మంది సిఐటియులో బుధవారం చేరారు. శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో అర్జున్ మాట్లాడుతూ పాలక ప్రభుత్వం ఏదైనా కార్మిక ఉద్యోగుల హక్కులను మరిచి పరిపాలన నిర్వహిస్తున్నారని పెరుగుతున్న ధరలతో పెరగని వేతనాలతో భద్రత లేని ఉద్యోగాలతో కార్మికులు సతమతం అవుతున్నారని అన్నారు. ఏ రంగంలో పనిచేస్తున్న కార్మికులైన వారందరినీ సమైక్యపరిచి కార్మికుల సమస్యలపై అలుపెరగని పోరాటాలు నిర్వహిస్తామని స్పష్టం చేశారు. అనంతరం నూతన కమిటీ అధ్యక్ష కార్యదర్శులుగా భూపతి శ్రీనివాసరావు పి నాగమణి కోశాధికారిగా ఖరీమాను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో యూనివర్సిటీ ఎంప్లాయిస్ వర్కర్ యూనియన్ రాష్ట్ర నాయకులు సాలార్, రత్నం సత్యవతి సీత సలీమా తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అన్నాభిషేకం



**భద్రాచలం, ఐటిడిఏ, సూర్య(మేజర్ న్యూస్)-** శ్రీ జయదుర్గా సహిత పంచముఖ విశేశ్వరస్వామి వారి ఆలయం, ఐటీడీఏ ప్రాంగణ శివాలయం, భద్రాచలంలో శ్రీ అయలూరి నీలకంఠ శర్మ, సుబ్రహ్మణ్య శర్మ (నాని బాబు) వార్ల ఆధ్వర్యం లో మాఘ పౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకొని బుధవారం స్వామివారికి అన్నాభిషేకం ఘనంగా జరిగింది. తదనంతరం భక్తులందరూఅన్నప్రసాద వితరణ జరిగింది.

## విద్యుత్ ట్రాన్స్ఫార్మర్లలోని కాపర్ వైర్‌ను మాయం చేస్తున్న కేటుగాళ్లు

### దొంగల చేతివాటంతో ఆందోళన చెందుతున్న రైతులు

**జూలూరుపాడు, సూర్య(మేజర్ న్యూస్) -** మండలంలోని వెంగన్నపాలెం గ్రామానికి చెందిన రైతుల వ్యవసాయ పొలాల్లో ఏర్పాటు చేసిన విద్యుత్ 25 కెవి ట్రాన్స్ఫార్మర్ లోని 50 కేజీల కాపర్ వైర్లు దొంగిలించిన ఘటన మంగళవారం అర్ధరాత్రి జరిగింది. రైతు జకరయ్య తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. బుధవారం తాను పొలానికి వెళ్లి చూడగా ట్రాన్స్ఫార్మర్ పగుల కొట్టి ఉందని, అందులోని కాపర్ వైర్ లేకపోవడంతో అర్ధరాత్రి దొంగలు దొంగిలించి ఉంటారని గుర్తించి మండల కరెంట్ ఏఈ కి సమాచారం ఇవ్వడం జరిగిందని తెలిపారు. విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ లోని కాపర్ వైర్ దొంగతనం జరగడంతో రైతులు ఆందోళన చెందుతున్నామన్నారు. విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ లోని కాపర్ వైర్ దొంగతనం జరిగిన ఘటనపై మండల కరెంటు ఏఈ సతీష్ ను వివరణ కోరగా..జకరయ్య అనే రైతు పొలంలో ఉన్న ట్రాన్స్ఫార్మర్ లోని 40 కేజీల కాపర్ వైర్ దొంగతనం జరిగిందని, దాని విలువ సుమారు రూ 50వేలు ఉంటుందని తెలిపారు. కాపర్ వైర్ దొంగిలించిన సంఘటనపై జూలూరుపాడు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయనున్నట్లు ఏఈ సతీష్ తెలిపారు.

## విద్యార్థుల ప్రతిభకు అభ్యసనే పునాది

### కాంప్లెక్స్ హెచ్ఎం హరిత





**అశ్వారావుపేట, సూర్య(మేజర్‌న్యూస్)-** విద్యార్థుల ప్రతిభకు అభ్యసనే పునాదిగా నిలుస్తుందని కావున నిరంతరం అభ్యసనం జరపాలని అశ్వారావుపేట కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయురాలు పరుచూరి హరిత అన్నారు. బుధవారం స్థానిక ప్రాథమిక పాఠశాలలో జరిగిన కాంప్లెక్స్ స్థాయి బాల మేళా-2025 కు ఆమె ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులలో దాగిన ప్రతిభను వెలికితీసి అందరిలో ప్రదర్శింపచేసేందుకు ఈ బాల మేళాను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. విద్యార్థి నిరంతరం నేర్చుకుంటూనే ఉండాలి అని, తెలియని విషయాలను ఉపాధ్యాయుల ద్వారా తెలుసుకోవాలని, పోటీ తత్వాన్ని పెంపొందించుకోవాలని అన్నారు. తెలుగు, ఇంగ్లీషు, గణితం సబ్జెక్టులలో అశ్వారావుపేట కాంప్లెక్స్ లోని పలు పాఠశాలల విద్యార్థులతో ఎఫ్ఎల్ఎన్ ప్రదర్శన నిర్వహించారు. అత్యంత ప్రతిభ చూపిన విద్యార్థులకు బహుమతులు అందచేశారు. కాంప్లెక్స్ స్థాయిలో ఉత్తమ పాఠశాలగా నందమూరి నగర్ పాఠశాలను ఎంపిక చేశారు. పాఠశాల ఉపాధ్యాయులు మల్లికార్జునరావు, కరిష్మాతబుసం లను ఘనంగా సన్మానించి ధృవీకరణపత్రాన్ని అందచేశారు. ఈ కార్యక్రమంలో ఎఫ్ఎల్ఎన్ స్ట్రాంగ్ టీచర్ కట్టా మధు, సిఆర్‌పి ప్రభాకరాచార్యులు, వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## యువత అందివచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి

### వృత్తి నైపుణ్యాలు పెంపొందించుకోవాలి

### ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి రాహుల్

### నిరుద్యోగ గిరిజన యువతీ, యువకులకు స్వయం ఉపాధి పథకాలపై కౌన్సిలింగ్





**భద్రాచలం ఐటిడిఏ,సూర్య(మేజర్ న్యూస్)-** నిరుద్యోగులైన గిరిజన యువతీ, యువకులు పై స్థాయి వరకు చదువుకొని ఇంటిపట్టునే ఉండి ఖాళీగా ఉండకుండా అంది వచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని వృత్తి నైపుణ్యాలు పెంపొందించుకొని జీవనోపాధికి వెసులుబాటు కల్పించుకోవాలని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ అన్నారు. బుధవారం ఐటిడిఏ ప్రాంగణంలోని వైటీసీలో నిరుద్యోగ గిరిజన యువతీ, యువకులకు వివిధ స్వయం ఉపాధి పథకాలపై నిర్వహించిన కౌన్సిలింగ్ లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మారుతున్న కాలానికి అనుగుణంగా ప్రతి యువతి, యువకులు చెడు భావాలను మనసులో నుండి తీసేసి మార్పు చెంది వృత్తి నైపుణ్యాలు పెంపొందించుకోవాలని, వృత్తి నైపుణ్యాలు పెంపొందించుకొని ముందుకు పోతున్న దేశాలలో చైనా, జపాన్, దక్షిణ కొరియా రాష్ట్రాలు ముందుకు పోతున్నాయని, ప్రపంచ దేశాలకు పోటీపడి మనం కూడా ముందుకు పోవాలన్నారు. పీజీ, బీటెక్, చేసిన యువతీ, యువకులు స్కిల్ డెవలప్మెంట్ పెంపొందించుకొని వివిధ ప్రభుత్వ ప్రైవేటు రంగాలలో పనిచేస్తూ జీవనోపాధి కల్పించుకుంటున్నారని, త్వరలో మన రాష్ట్రంలో ఉన్న యువతీ, యువకుల కొరకు స్కిల్ డెవలప్మెంట్ యూనివర్సిటీ ఏర్పాటు చేస్తున్నారని తెలిపారు. ప్రభుత్వ ఉద్యోగం అనేది ఈ పోటీ ప్రపంచంలో సాధించాలంటే ఎంతో శ్రమించాలని, అందుకు ప్రతి ఒక్కరు ఐటీడీఏ భవిత సెల్లు ద్వారా నిర్వహించే వివిధ రకాల వృత్తి శిక్షణలో తర్ఫీదు పొంది శిక్షణ తీసుకొని స్వయం ఉపాధి ద్వారా జీవనోపాధి పొంది ఆర్థిక వెసులు బాటు కల్పించుకోవాలని ఆయన అన్నారు. వివిధ కోర్సులలో చేరడానికి కౌన్సిలింగ్ కు వచ్చిన ప్రతి ఒక్కరికి తప్పనిసరిగా అవకాశం కల్పిస్తామని దానిని సద్వినియోగం చేసుకొని జీవనోపాధి పొందాలని ఆయన అన్నారు. ఈ జాబ్ మేళాకు 80 మంది గిరిజన యువతీ యువకులు దరఖాస్తు చేసుకున్నారని వారిలో 39 మంది వారి విద్యార్హతను బట్టి ప్రైవేట్ కంపెనీలకు సెలెక్ట్ అయ్యారని, 13 మంది వివిధ రకాల శిక్షణలు బ్యూటీషియన్, అసిస్టెంట్ ఎలక్ట్రీషియన్, కంప్యూటర్ శిక్షణ కొరకు ఎంపికయ్యారని, అలాగే మెడిప్లస్ కంపెనీకి 14 మంది, నవత రోడ్డు ట్రాన్స్పోర్ట్ సంస్థకు 9 మంది, శ్రీరామ లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీలకు ఆరుగురు, ఓపి సెక్యూరిటీ గార్డులకు పదిమందిని ఎంపిక చేయడం జరిగిందన్నారు. వీరికి శిక్షణానంతరం ప్రైవేటు కంపెనీలలో నెలకు రూ 12వేలు నుండి రూ 18 వేల వేతనం వచ్చేలా ప్రైవేటుగా ఉద్యోగ అవకాశాలు కల్పిస్తారని, మిగతా కోర్సులు స్వయం ఉపాధి ద్వారా జీవనోపాధి కల్పించుకోవడానికి వెసులుబాటు ఉంటుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్, జేడీఎం హరికృష్ణ, వివిధ కంపెనీలనుండి జగన్, ఉపేందర్, పీటర్, మణికాంత్, ఐటీసీ సంస్థ నుంచి అనూష, శ్రీనివాస్ అంజయ్య భవిత సెల్ సిబ్బంది మణికుమారి, సమ్మయ్య, దినేష్, కౌన్సిలింగ్ కు వచ్చిన గిరిజన యువతి, యువకులు, పాల్గొన్నారు.

## ఈ ఏడాది ఆరుతడి పంటలను వేయండి

### రైతులకు సూచించిన ఇరిగేషన్ శాఖ కార్యనిర్వాహక ఇంజనీర్

**భద్రాచలం, ఐటిడిఏ,సూర్య(మేజర్ న్యూస్)-** ఈ సంవత్సరం తాలి పేరు ప్రాజెక్టు ఇన్ ఫ్లో తగ్గడం వలన రైతులు గమనించి ఆరుతడి పంటలను మాత్రమే వేయాలని ఇరిగేషన్ శాఖ కార్యనిర్వాహక ఇంజనీర్ రాంప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు. గత సంవత్సరం భద్రాచలం శాసనసభ్యులు తెల్ల వెంకటరావు నియోజకవర్గం అధ్యక్షతన, కార్యనిర్వాహక ఇంజనీర్ ఇరిగేషన్ డివిజన్ భద్రాచలం సమక్షంలో తాళి పేరు ప్రాజెక్టు రైతులతో రైతు వేదిక సత్యనారాయణపురంలో సమావేశం నిర్వహించడం జరిగిందని, ఈ సమావేశంలో తాళి పేరు ప్రాజెక్టు కింద 2024- 25 సంవత్సరమునకు గాను యాసంగి పంటకు, రొటేషన్ పద్ధతిలో ఈ సంవత్సరం జోన్-!! ఎడమ కాలువ పరిధిలోని ఆర్డి-8(కి.మీ11.034) నుండి ఆర్ డి-24(కి.మీ 39.800) డిస్ట్రిబ్యూటరీ వరకు గల ఆయకట్టకు సాగునీటిని 31 మార్చి 2025 వరకు నేటి సరఫరా చేయుటకు నిర్ణయించామన్నారు. ప్రస్తుతం ప్రాజెక్టు నీటి నిలువ ౦73.72మీ, సామర్థ్యము 455 మిలియన్ ఘనపు అడుగులు ఉన్నది, కానీ ఇన్ఫ్లో రోజురోజుకి పడిపోతున్న దృష్ట్యా యాసంగి పంటకు సంబంధించి సాగునీటిని వారబంది పద్ధతిలో పై అధికారుల సూచన మేరకు నిర్ణయించిన ప్రణాళిక ప్రకారము నీటిని విడుదల చేయడం జరుగుతుందని, కావున జోన్ -2 ఆయకట్టు రైతులు గమనించి, ప్రణాళిక ప్రకారం పంపిణీ చేసే నీటిని, ఆరుతడి పంటలకు సద్వినియోగం పరుచుకుంటూ, ఇరిగేషన్ శాఖ వారికి సహకరించవలసిందిగా ఆయన కోరారు.

-వార-బంది అమలుపరచు తేదీలు.

ఈనెల 05 నుండి 13 వరకు 9 రోజులు నీటి సరఫరా జరుగుతుందని, 14 నుండి 20 వరకు ఏడు రోజులు నీటి సరఫరా నిలుపుదల ఉంటుందని, 21నుండి మార్చ్ 01వరకు తొమ్మిది రోజులు నీటి సరఫరా జరుగుతుందని, మార్చ్ 2 నుండి 8 వరకు ఏడు రోజులు నీటి సరఫరా నిలుపుదల ఉంటుందన్నారు. అదే విధంగా మార్చ్ 9 నుండి 17 వరకు 9 రోజులు నీటి సరఫరా జరుగుతుందని, 18 నుండి 24 వరకు ఏడు రోజులు నీటి సరఫరా నిలుపుదల ఉంటుందని, 25 నుండి 31 వరకు ఏడు రోజులు నీటి సరఫరా ఉంటుందని ఆయన తెలుపుతూ ఆయకట్టు రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.

# గిరిజన మ్యూజియం చూపరులకు ఆకట్టుకునే విధంగా డిజైన్ చేయాలి





**ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్**

**భద్రాచలం ఐటీడీఏ,సూర్య(మేజర్ న్యూస్)-** ఐటీడీఏ ప్రాంగణంలో పర్యాటకుల కోసం ముస్తాబు చేస్తున్న గిరిజన మ్యూజియం గిరిజన సాంస్కృతి సాంప్రదాయాలు, ఆచార వ్యవహారాలతో పాటు పూర్తిస్థాయిలో హరిత వనంగా శోభిల్లేల చూపరులకు ఆకట్టుకునే విధంగా డిజైన్ గా రూపుదిద్దుకునేలా ఏర్పాట్లు చేయాలని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ అన్నారు.బుధవారం మ్యూజియం కమిటీ సభ్యులతో కలిసి మ్యూజియమును సందర్శించి మ్యూజియం పరిసరాలలో ఏర్పాట్లు చేసే వివిధ రకాల పూలు, షోకేజ్ చెట్లు, పచ్చటి నారుతో డిజైన్ గా వివిధ భంగిమలతో తయారుచేసిన కళాకృతులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్లాంటేషన్ ఏర్పాటు కొరకు తీసుకువచ్చిన పూల చెట్లను సెల్ఫీ పాయింటు, మంచె, నిర్మాణం చేపట్టిన గుడిసెల ముందు అందంగా అమర్చాలని, అలాగే బోటింగ్ చేసే ప్రదేశంలో సేఫ్టీగా కాంపౌండ్ వాల్ నిర్మాణం చేపట్టి పూర్తిగా చదును చేయాలన్నారు. సందర్శకులు కూర్చొని బోటింగ్ తిలకించడానికి డైనింగ్ టేబుల్స్, కుర్చీలు వెదురుతో తయారు చేసినవి ఏర్పాటు చేయాలని, మంచెపై కూడా వెదురుతో తయారుచేసిన డైనింగ్ సెట్ కుర్చీలు అందంగా అమర్చాలని సూచించారు. గిరిజన మహిళలు, గిరిజన రైతులు వ్యవసాయ పద్ధతులు, వారి జీవన విధానాలు, సంస్కృతి సాంప్రదాయాలకు సంబంధించిన పెయింటింగ్స్ 15 రోజులలో పూర్తయ్యే విధంగా చూడాలని, బాక్స్ క్రికెట్ కోసం ఏర్పాటు చేస్తున్న గ్రౌండ్ నిర్మాణం పనులు ప్రారంభించాలన్నారు. ఈ కార్యక్రమంలో సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్, ఈఈ ట్రైబల్ వెల్ఫేర్ చంద్రశేఖర్, ఉద్యానవనాధికారి ఉదయ్ కుమార్, డిఈ హరీష్, టిఏ శ్రీనివాస్, మ్యూజియం ఇంచార్జ్ వీరాస్వామి, క్రాఫ్ట్ టీచర్లు సరస్వతి, సునంద పాల్గొన్నారు.

# ఎన్నికల నిర్వహణ బాధ్యతాయుతంగా నిర్వహించాలి






**ఎన్నికల సంఘం మార్గదర్శకాలను తు. చ తప్పకుండా పాటించాలి**

**జిల్లా పరిషత్ ఉపముఖ్య కార్య నిర్వహణ అధికారి కె. చంద్రశేఖర్**

**చుంచుపల్లి, సూర్య (మేజర్‌న్యూస్)-** భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని జిల్లా పరిషత్, మండల పరిషత్ ప్రాదేశిక సభ్యుల 2 వ సాధారణ ఎన్నికల నిర్వహణ కొరకు ఆర్ఓ, ఏఆర్ఓ లకు బుధవారం ఉదయం 10 గం.కు ఐడిఓసి పాల్వంచ సమావేశ మందిరములో నిర్వహించిన శిక్షణా తరగతులను జిల్లా అడిషనల్ కలెక్టర్ (రెవిన్యూ) డి.వేణుగోపాల్ ప్రారంభించారు. జిల్లా ఎన్నికల శిక్షణా తరగతుల నోడల్ అధికారి బి. శ్రీరామ్ పర్యవేక్షణ లో నిర్వహించిన ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఉపముఖ్య కార్య నిర్వహణ అధికారి కె.చంద్రశేఖర్ మాట్లాడారు. ఎన్నికల విధులను బాధ్యతాయుతంగా స్వీకరించి రాష్ట్ర ఎన్నికల సంఘం సూచించిన ఎన్నికల నిర్వహణ మార్గదర్శకాలను తు.చ తప్పకుండా పాటించాలన్నారు. ఎటువంటి వర్గ విభేదాలకు, పక్షపాత ధోరణికి తావివ్వకుండా జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల ప్రక్రియను విజయవంతముగా పూర్తిచేయాలని సూచించారు. శిక్షణ లో పాల్గొన్న 208 మంది ఆర్.ఓ, ఏఆర్ఓ లకు హైదరాబాద్ లో శిక్షణ పొందివచ్చిన 10 మంది మాస్టర్ ట్రైనీస్ అంశాల వారీగా ఎన్నికల విధివిధానాలను, మార్గదర్శకాలను వివరించారు.

# చంద్రుగొండ బీఆర్ఎస్ పార్టీలో కొత్త జోష్





**ముఖ్య కార్యకర్తల సమావేశానికి భారీగా తరలివచ్చిన పార్టీ నాయకులు**



**హామీలు అమలు చేయడంలో కాంగ్రెస్ పార్టీ విఫలమైంది**

**జిల్లా సీనియర్ నాయకులు మాజీ జెడ్పీటిసి కొడకండ్ల వెంకట్ రెడ్డి**

**చంద్రుగొండ, సూర్య (మేజర్ న్యూస్)-** చంద్రుగొండ మండల బిఆర్ఎస్ పార్టీ నాయకుల్లో కొత్త జోష్ కనిపించింది. చంద్రుగొండ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన బిఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సన్నాహక సమావేశానికి కనివిని ఎరుగని రీతిలో నాయకులు, కార్యకర్తలు, పాల్గొనడంతో వారిలో కొత్త జోష్ కనిపించింది. బుధవారం చంద్రుగొండ మండల అధ్యక్ష కార్యదర్శుల దారా వెంకటేశ్వరరావు, సంగొండి రాఘవులు, ఆధ్వర్యంలో జిల్లా సీనియర్ నాయకులు మేడా మోహన్ రావు ఇంటి వద్ద బిఆర్ఎస్ పార్టీ మండల ముఖ్య నాయకులు, కార్యకర్తల, సన్నాహక సమావేశం నిర్వహించారు. జిల్లా అధ్యక్షుడు రేగా కాంతారావు మాజీ శాసనసభ్యులు మెచ్చా నాగేశ్వరరావు ఆదేశాల మేరకు రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో అనుసరించాల్సిన విధి విధానాలపై సుదీర్ఘంగా చర్చించారు. ఈ సందర్భంగా జిల్లా సీనియర్ నాయకులు మాజీ జడ్పిటిసి కొడకండ్ల వెంకటరెడ్డి మాట్లాడుతూ హామీలను అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని, ప్రజలు బీఆర్ఎస్ వైపు చూస్తున్నారని తెలిపారు.రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వంపై వ్యతిరేకత మొదలైందని కప్పిపుచ్చుకోవడానికి ఆ పార్టీ నాయకులు కొత్త డ్రామాలాడుతున్నారని, పాలన చేతకాకనే డైవర్షన్ రాజకీయాలకు తెర లేపుతున్నారని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు ఇచ్చేది లేదు, అమలు చేసే ఉద్దేశం లేదని దుయ్యబట్టారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి చెంపపెట్టులా బుద్ది చెప్పాలి అంటే స్థానిక సంస్థల్లో మన బలం బలగాన్ని పెంచుకోవాలని కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు.అందుకుగాను ప్రతి కార్యకర్త సైనికుల్లా, సమన్వయంతో పనిచేయాలని సూచించారు. కేసీఆర్ పథకాలు ప్రజల మదిలో యాదిగా, నిండుగా మెండుగా నిలిచి ఉన్నాయని, కాంగ్రెస్ కార్యకర్తలకు చెప్పుకోవడానికి ఏ ఒక్క పథకం సంపూర్ణంగా అమలు చేసింది లేదని ఎద్దేవా చేశారు. ఇప్పటికైనా బీఆర్ఎస్ పార్టీకి మంచి రోజులు రాబోతున్నాయని కష్టపడ్డ వారందరికీ ప్రాధాన్యత దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో గుంపెన సొసైటీ వైస్ చైర్మన్ నల్లమోతు వెంకటనారాయణ, మాజీ రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షుడు గాది లింగయ్య, చంద్రుగొండ గ్రామ శాఖ అధ్యక్షుడు సూర వెంకటేశ్వర్లు, నాయకులు నరుకుల్ల వాసు, సత్తి నాగేశ్వరరావు, భూపతి రమేష్, కేలోతు శ్రీనివాస్ నాయక్, చాపలమడుగు రామరాజు, పొండ్ర అంజన్నరావు, పూసం వెంకటేశ్వర్లు, బానోత్ బాలు, చీదెళ్ల పవన్ కుమార్, మద్దిరాల చిన్నపిచ్చయ్య, నరుకుల్ల అప్పాజీ, పోశం హనుమంతురావు, జి శివ, బీరకాయల వెంకటేశ్వర్లు, ఎస్ మల్లేష్, తదితర ముఖ్య నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

# జేబిపి జిల్లా అధ్యక్షులుగా గంధం మల్లికార్జున రావు నియామకం

**రాష్ట్ర కార్యనిర్వహక అధ్యక్షులు యెర్రా కామేష్**






**కొత్తగూడెం టౌన్,సూర్య(మేజర్ న్యూస్)-** జైభీమ్ రావు భారత్ పార్టీ జాతీయ అధ్యక్షులు, మాజీ న్యాయమూర్తి జడ శ్రావణ్ కుమార్ ఆదేశాలు మేరకు కొత్తగూడెం పట్టణం గాజుల రాజం బస్తి కి చెందిన గంధం మల్లికార్జున రావును జేబీపీ జిల్లా అధ్యక్షులుగా ఆ పార్టీ రాష్ట్ర కార్యనిర్వహక అధ్యక్షులు యెర్రా కామేష్ నియమించారు. ఈ సందర్భంగా కామేష్ మాట్లాడుతూ ఎవరైతే దెబ్బలు తింటారో వాళ్లే కేకలు వెయ్యాలని చెప్పిన మహాత్మ జ్యోతిబా పూలే వ్యాఖ్యలను బహుజనులు ఆదర్శంగా తీసుకొని, సమానత్వం, తమ హక్కుల కోసం ధైర్యంగా పోరాడాలని పేర్కొన్నారు. జిల్లా అధ్యక్షుడు గంధం మల్లికార్జున రావు మాట్లాడుతూ త్వరలో జిల్లా వ్యాప్తంగా పర్యటించి జిల్లా కమిటీ నిర్మాణం చేసి తద్వారా పోలింగ్ బూత్ స్థాయి వరకు కమిటీ లు ఏర్పాటు చేస్తానని, పార్టీ బలోపేతం కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక పాలనపై ప్రజలను చైతన్యపరిచి వారిని మమేకం చేసి ప్రజా ఉద్యమాలు చేపడుతామని తెలిపారు. సమతా సమాజ నిర్మాణానికి కృషి చేయాలని, బహుజనులు నూతన రాజకీయ శక్తిగా ఎదగాలన్నారు. భీమ్ రావు అంబేద్కర్ ఆలోచన విధానమే బహుజనులకు రక్షణ అని తనపై నమ్మకంతో జిల్లా అధ్యక్షుడుగా నియమించిన జాతీయ అధ్యక్షులు జడ శ్రావణ్ కుమార్ కు, రాష్ట్ర కార్యనిర్వహక అధ్యక్షులు యెర్రా కామేష్ లకు ధన్యవాదాలు తెలిపారు. గంధం మల్లికార్జున రావు నియామకం పట్ల నాగుల రవికుమార్, వంగా రవిశంకర్, హరికృష్ణ, పూణెం మురళి తదితరులు అభినందనలు తెలిపారు.

# జే ఈ ఈ మెయిన్ ఫలితాలలో దమ్మపేట గిరిజన గురుకుల విద్యార్థుల విజయకేతనం





**దమ్మపేట, సూర్య(మేజర్ న్యూస్) –** దమ్మపేట గిరిజన గురుకుల ప్రతిభా కళాశాలలో చదువుతున్న ఇంటర్ ద్వితీయ సంవత్సరం విద్యార్థులు ఈ నెల 11న విడుదలైన జేఈఈ మెయిన్ 2025 ఫలితాలలో ఉత్తమ ప్రతిభ కనబరిచారు. వారిలో భూక్యా గీతూకుమార్ 93.7 అత్యధిక పర్సంటైల్ తో ఖమ్మం, భద్రాద్రి జిల్లాల గురుకులాల్లో టాపర్ గా నిలిచాడు. భూక్యా మహేష్ 77 పర్సంటైల్ సాధించారు. వారికి టాప్ టెన్ లో ఉన్న ఎన్ఐటి, ట్రిపుల్ ఐటి లలో సీట్లు వచ్చే అవకాశం ఉందని కళాశాల ప్రిన్సిపాల్ భూక్యా సీతారాములు ఒక ప్రకటనలో తెలిపారు. వారితోపాటు ఈ సంవత్సరం ఫలితాలలో కేవలం మొదటి సెషన్ లోనే మొత్తం 13 మంది విద్యార్థులు జే ఈ ఈ అడ్వాన్స్ కోసం క్వాలిఫై అయ్యే అవకాశాలు ఉన్నాయని హర్షం వ్యక్తం చేశారు. ప్రతిభ కనబరచిన విద్యార్థులను అభినందించి, ఇంతటి విజయానికి కృషి చేసిన సబ్జెక్ట్ అధ్యాపకులకు, సహకరించిన గురుకులం అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను మాజీ జడ్పీటీసీ పైడి వెంకటేశ్వరరావు అభినందించారు.

# సేవాలాల్ జయంతిలో పాల్గొనాలని జిల్లా ఎస్పీ రోహిత్ రాజుకు ఆహ్వానం



**లక్ష్మీదేవిపల్లి, సూర్య (మేజర్ న్యూస్)-** ఈ నెల 17 తేదీన లక్ష్మీదేవి పల్లి మండలం ఎదురుగడ్డ గ్రామంలో జరిగే సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ జయంతికి, 286 సేవాలాల్ భోగ్ బండారో కార్యక్రమానికి భద్రాద్రి ఎస్పీ రోహిత్ రాజు హాజరుకావాలని బుధవారం గిరిజన లంబాడి ఐక్యవేదిక నాయకులు ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో జుంకీలాల్ నాయక్ లాలు నాయక్ లావుడియా ప్రసాద్ నాయక్ దేవిలాల్ నాయక్, సునావత్ రాంబాబు నాయక్ ధరావత్ నాగరాజు నాయక్ బానోత్ దుర్గ ప్రసాద్ నాయక్, సేవ్య నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## యాగంలో పాల్గొన మంత్రి తుమ్మల

**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్‌బీ**



బుధవారం నాడు సత్తుపల్లి శివారులోని రాజ్యశ్యామల దశ మహా విద్య యాగంలో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## పెద్దగట్టు జాతరను రాష్ట్ర పండుగగా గుర్తించాలి!

**– అఖిల భారత యాదవ సభ ఖమ్మం జిల్లా గౌరవ అధ్యక్షులు**

**–మేకల మల్లిబాబు యాదవ్**



**కామేపల్లి సూర్య మేజర్ న్యూస్**

బోనాలు, బతుకమ్మ పండుగలకు తెలంగాణ రాష్ట్ర తొలి ప్రభుత్వంలో రాష్ట్ర పండుగల హోదా లభించింది. సమ్మక్క సారలమ్మ జాతరను నాటి సమైక్య రాష్ట్ర ప్రభుత్వం 1996లోనే రాష్ట్ర పండుగగా ప్రకటించింది. ఇది తెలంగాణలోనే అతి పెద్ద మొదటి జాతర. ఇక గట్టు లేదా గొల్లగట్టు లింగమంతుల స్వామి జాతర తెలంగాణరాష్ట్రంలోనే అతి పెద్ద రెండవ జాతర. ఇది రెండేళ్లకొకసారి మాఘ శుద్ధ పౌర్ణమికి మొదలై ఐదు ల పాటు జరుగుతుంది. ఈ జాతరకు 30 నుంచి 50లక్షల వరకు హాజరౌతారు ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని నేటి సూర్యాపేట జిల్లా కేంద్రానికి ఐదు కిలోమీటర్ల దూరంలో గల హైదరాబాదు–విజయవాడ జాతీయ రహదారిని ఆనుకొని ఉన్న దురాజుపల్లి గ్రామం ప్రక్కనే 'పాలశేర్లయ్యగట్టు' అనబడే గొల్లగట్టుపైన ఈ జాతర జరుగుతున్నది. వెయ్యేండ్లుగా ఈ జాతర జరుగుతున్నదని చెప్పుకోవడానికి ఈ పాలశేర్లయ్య గట్టు సమీపంలోనే ఉన్న 'పెద్దగట్టు' అనబడే ఉంద్రుగొండపైన నాటి కళ్యాణీ చాళుక్యులు 11వ శతాబ్దంలో నిర్మించతటి ఘన చరిత్ర గలిగిన ఈ జాతర ఇప్పటికీ 'రాష్ట్ర పండుగా ప్రకటనకు నోచుకోలేదు. ప్రజాప్రతినిధులను, వివిధ పార్టీల నాయకులను గతంలో ఎన్నోసార్లు కలిసి, విజ్ఞప్తులు చేసినా ఫలించలేదు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాక గత అక్టోబర్లో యాదవుల 'సదర్ ఉత్సవాన్ని' సహృదయంతో 'రాష్ట్ర పండుగ'గా ప్రకటించారు. 2025 ఫిబ్రవరి 16న ప్రారంభమై 20వ తేదీ వరకు లింగమంతులస్వామి జాతర ప్రారంభం కానుంది. ఇదే విశాల సహృదయంతో ఈ జాతరను కూడా 'రాష్ట్ర పండుగ'గా ప్రకటించాలని అఖిల భారత యాదవ సభ ఖమ్మం జిల్లా కమిటీ నుంచి రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేయనైనది.

## ఎమ్మెల్యే సమక్షంలో కాంగ్రెస్ లోకి :-పెరుగు ప్రసాద్



**వైరాసూర్యమేజర్ న్యూస్:ః**

వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో సభాధ్యక్షులు చేరిన టిఆర్ఎస్ నాయకులు పెరుగు ప్రసాద్, పనితీ సురేష్. వైరా. ఎమ్మెల్యే మాలోతు రామదాసు నాయక్ సమక్షంలో టిఆర్ఎస్ పార్టీ నాయకులు పెరుగు వెంకట ప్రసాద్, పనితీ సురేష్ వారి క్యాంపు కార్యాలయంలో మూడు రంగుల కండువాలను కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు. అనంత రామదాసు నాయక్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో జాయిన్ అయిన కొత్త వారు మరియు పాత వారందరూ కలిసి ఇబ్బందులు లేకుండా ప్రయాణం చేయాలని భవిష్యత్తులో జరిగే వైరా మున్సిపాలిటీ ఎన్నికల్లో, మరియు రానున్న స్థానిక సంస్థ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి క ట్ల రంగారావు, సమాజానికి వైరా మున్సిపాలిటీ మాజీ చైర్మన్ సూతకాని జైపాల్, వైరా మండల కాంగ్రెస్ అధ్యక్షులు శీలం వెంకట నర్సిరెడ్డి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు ఏదునూరి సీతారాములు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పో దిల. హరినాథ్, కట్ల సంతోష్, బొల్లా. గంగారావు, పాలేటి నరసింహారావు, కట్ల సాయికుమార్, కంభంపాటి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# సమాజాన్ని సరైన విధానంలో నడిపించేది విద్యా రంగమే

**–ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి అలుగుబెల్లి నర్సిరెడ్డి**

**బోనకల్, సూర్య (మేజర్ న్యూస్):**



సమాజాన్ని సరైన విధానంలో నడిపించేది విద్యారంగమేనని, ఉపాధ్యాయుడిగా ఉద్యోగ విరమణ పొందిన సమయంలో ఎంత ఆస్తి ఉందో, ఎమ్మెల్సీగా 6 సంవత్సరాలు పని చేసిన తర్వాత కూడా అంతే ఆస్తి ఉందని, ఎమ్మెల్సీ ద్వారా అదనంగా, అక్రమంగా తాను ఏమి సంపాదించలేదని ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి అలుగుబెల్లి నర్సిరెడ్డి అన్నారు. మండల పరిధిలోని కలకోట, బోనకల్ ఉన్నత పాఠశాలలో, ప్రభుత్వ జూనియర్ కళాశాల, కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం, గురుకుల బాలికల విద్యాలయంలో గురువారం ఆయన విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాను ఆరు సంవత్సరాల ఎమ్మెల్సీగా విద్యారంగ సమస్యల పరిష్కారం కోసమే పని చేశానన్నారు. అనేక సమస్యల పరిష్కారంలో తాను కీలకపాత్ర నిర్వహించినట్లు తెలిపారు. శాసన మండలిలో ఉపాధ్యాయ రంగ సమస్యల పరిష్కారం కోసం పోరాటం చేస్తూనే, బయట ఉపాధ్యాయ సంఘాలు చేస్తున్న పోరాటాలకు మద్దతుగా తాను పోరాటాలు నిర్వహించినట్లు తెలిపారు. 6 సంవత్సరాల ఎమ్మెల్సీగా తనకు సంతృప్తిని ఇచ్చింది అన్నారు. మరోసారి అవకాశం ఇస్తే తాను విద్యారంగ సమస్యల పరిష్కారం కోసమే కృషి చేస్తానన్నారు. ప్రభుత్వాలు తీసుకువచ్చిన నూతన విద్యా విధానము వల్ల జరిగే అదనపు ఉపయోగం ఏమీ లేదన్నారు. ఉపాధ్యాయ రంగ సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వాన్ని గట్టిగా నిలదీసే ధైర్యం, హక్కు కలిగి ఉన్నానన్నారు. ఈ ప్రచార కార్యక్రమంలో టీఎస్ యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి పారుపల్లి నాగేశ్వరరావు జిల్లా కార్యదర్శి గుగులోతు రామకృష్ణ జిల్లా నాయకులు సద్దా బాబు, మండల అధ్యక్షులు గార్లపాటి చిన్న రంగారావు వివిధ ఉపాధ్యాయ సంఘాల నాయకులు యాకూబ్ పాషా, లెవిన్ స్టాన్, కె విజయ్, పాలకుర్తి రాణి తదితరులు పాల్గొన్నారు.

## మరోసారి అవకాశం ఇవ్వండి..

**– పాత్రికేయుల సమావేశంలో వరంగల్, నల్లగొండ, ఖమ్మం జిల్లాల ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి అలుగుబెల్లి**

**మధిర, సూర్య మేయర్ న్యూస్:**



వరంగల్, నల్లగొండ, ఖమ్మం జిల్లాల ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థిగా ఎన్నికల బరిలో ఉన్నానని, మరోసారి మొదటి ప్రాధాన్యత ఓటువేసి తనను గెలిపించాలని అలుగుబెల్లి నర్సిరెడ్డి కోరారు. బుధవారం మధిర నియోజకవర్గ ప్రచారంలో భాగంగా ఐదు గురుకుల పాఠశాలలను మరియు టీవీఎం, సిపిఎస్ గర్ల్స్ హై స్కూల్ పాఠశాలల యందు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. అనంతరం స్థానిక టీఎస్ యుటిఎఫ్ కార్యాలయంలో పత్రిక విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ. ఉన్నత విద్యారంగంలో పలు సమస్యల పరిష్కారానికి ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా కృషిచేశానని, నిరంతరం ఉపాధ్యాయ సమస్యలపైనే తన పోరాటమని మరోసారి కూడా అవకాశం ఇవ్వాలని కోరారు. మళ్లీ అవకాశం ఇస్తే మిగిలిన సమస్యల పరిష్కారానికి కృషిచేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో యు టి ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎస్ విజయ్ ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి పారుపల్లి నాగేశ్వరరావు గురుకులాల బాధ్యులు లివింగ్స్టన్ రిటైర్డ్ పెన్షన్ సంఘం బాధ్యులు మీరా ఖాన్ తాళ్లూరి ఆంజనేయులు రావిరాల లక్ష్మణరావు తలుపుల సాంబయ్య ఆశీర్వాదం భాస్కరరావు తదితరులు పాల్గొన్నారు.

## కరాటే పోటీల్లో కుంచపర్తి పాఠశాల విద్యార్థుల ప్రతిభ

**– మాస్టర్ పంతంగి చందుకి అభినందనలు**

**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్...**



ఈనెల 9వ తేదీన వంగ ముత్యాల బంజర లోని సప్తపది ఫంక్షన్ హాల్ ఆవరణలో జాతీయస్థాయిలో కరాటే పోటీలు నిర్వహించారు. ప్రముఖ కరాటే మాస్టర్ ఎర్ర శ్రీకాంత్ జ్ఞాపకార్థం ఈ పోటీలు నిర్వహించడం జరిగిందని నిర్వాహకులకు తెలిపారు. వేంసూరు మండలం కుంచపర్తి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు పోటీల్లో ఉత్తమ ప్రతిభను కనబరిచి బహుమతులు సాధించారు. 9వ తరగతికి చెందిన హరిని ,అస్మిత, రిషిత , పూజిత, 8 తరగతికి చెందిన భవాని, యశ్వితా, రమ్య, 6 తరగతికి చెందిన రాధిక రజిత పథకాలను గెలుచుకున్నారు. తొమ్మిదో తరగతికి చెందిన ఉమా కాంస్య పథకం సాధించింది. కరాటే శిక్షకుడు కరాటే మాస్టర్ పంతంగి చందు విద్యార్థిని విద్యార్థులను పాఠశాల ప్రధానోపాధ్యాయులు, అధ్యాపకులు తెలియజేశారు. అనంతర 10వ తరగతి పరీక్షలకు హాజరు కాబోతున్న విద్యార్థిని విద్యార్థులకు ప్యాడ్లు, జియోమెట్రీ బాక్సులు అందజేసి పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించాలని కరాటే మాస్టర్ పంతంగి చందు ఆకాంక్షించారు.

## ఆర్ .ఎస్ .ఎస్ చీఫ్ మోహన్ భగవత్‌ను దేశం నుండి బహిష్కరించాలి

**–ఎన్ ఎస్ యూ ఐ ఖమ్మం జిల్లా అధ్యక్షుడు ఉదయ్ మరియు పటాన్ అధ్యక్షుడు యశ్వంత్ ఆధ్వర్యంలో**

**–జిల్లా అధ్యక్షుడు ఉదయ్ కుమార్ మాట్లాడుతూ ఆర్ ఎస్ ఎస్ ఉగ్రవాద సంస్థగా దానిని వెంటనే బ్యాన్ చేయాలి**

**ఖమ్మం (సూర్య బ్యూరో):**





ఇటీవల కాలంలో ఆర్ ఎస్ ఎస్ చీఫ్ మోహన్ భగవత్ చేసిన వాక్యాలు దేశ పౌరులందరికీ కించపరిచే విధంగా ఉన్నందున వెంటనే వారి దేశ ప్రజలందరికీ క్షమాపణ చెప్పాలని ఎన్ ఎస్ యు ఐ తరఫున డిమాండ్ చేస్తున్నామని తెలియజేశారు. భారతదేశ పతాకాన్ని గౌరవించని ఈ సంస్థ ఉగ్రవాద సంస్థల కంటే చాలా ప్రమాదకరమైనది కాబట్టి వెంటనే వీరిపై చట్టపరమైన చర్యలు తీసుకుని దేశద్రోహ కేసు నమోదు చేయవలసిందిగా డిమాండ్ చేస్తున్నాం.. ఈ కార్యక్రమంలో ఎన్ ఎస్ యు ఐ నాయకులు సంజయ్,దినేష్,గణేష్,నిగ్నేష,రఫీ,అజయ్ ,ఆరిఫ్ ,ఫయాజ్,నజీర్ తదితరులు పాల్గొన్నారు...

## దాతృత్వం చాటుకున్న ఎస్విడీ గ్రూపు సభ్యులు

**– మృతుడు గౌస్ కుటుంబానికి రూ,5000 ఆర్థిక సహాయం**

**కల్లూరు సూర్య టౌన్ న్యూస్**



**ఫిబ్రవరి 12 :**

పట్టణం లో కప్పలబందం రోడ్డులో నివాసం ఉంటున్న షేక్ గౌస్ ఇటీవల గుండె పోటు తో మృతి చెందిన విషయం పాఠకులకు విదితమే అందులో భాగంగా బుదవారం వారి కుటుంబ సభ్యులను పరామర్శించడానికి శ్రీ వెంకటకనకదుర్గ మ్యారేజ్ బ్యూరో అసోషియేషన్ సభ్యులు మృతుడు గౌస్ సతీమణి కి వారి నివాసానికి వెళ్లి రూ,5000 వేల రూపాయలను వారికి ఆర్థిక సహాయంగా అందజేశారు అనంతరం ఆ గ్రూప్ సభ్యులు మీడియాతో మాట్లాడుతూ మృతుడు గౌస్ మాలో ఒకరిగా ఉంటూ మృతి చెందటం చాలా బాధాకరంగా ఉందని అన్నారు గౌస్ లేని లోటు ఎవరు తీర్చలేనిదని సభ్యులు తెలిపారు అందులో భాగంగా వారు అతని కుటుంబ సభ్యులను ఓదార్చి ఆ కుటుంబానికి మనోధైర్యాన్ని కలుగ జేశారు. ఈ కార్యక్రమంలో శ్రీ వెంకటకనకదుర్గ మ్యారేజ్ బ్యూరో అసోషియేషన్ సభ్యులు మిట్టపల్లి రాంబాబు గౌరవ సలహాదారులు కోలం శివసత్య ఎస్ వి డి సెక్రటరీ లక్ష్మీనాయుడు రికవరీ సెక్రటరి అనసూయ నాగేశ్వరావు జే లక్ష్మీ సత్తుపల్లి కాంతమ్మ కల్లూరు శ్రీలత తదితరులు పాల్గొన్నారు.

# ఫ్లూదడ - బ్రాయిలర్ కోళ్ళలో వైరస్

**- కొంత కాలం చికెన్ కు దూరంగా ఉండండి**

**- పట్టణం లో చికెన్ మటన్ దుకాణాలను పరిశీలించిన ఈవో నందిశెట్టి**

**కల్లూరు సూర్య టౌన్ న్యూస్ ఫిబ్రవరి 12 :**



ఎంపీడీవో ఆదేశాల మేరకు పట్టణంలో గల కోళ్ల దుకాణాలను కల్లూరు మేజర్ గ్రామపంచాయతీ ఈవో నంది శెట్టి నాగేశ్వరరావు తన సిబ్బంది తో పట్టణంలో గల ప్రతి దుకాణాన్ని ఆయన పరిశీలించి దుకాణదారుల వద్దకు సిబ్బందితో కలిసి వెళ్లి చనిపోయిన కోళ్లను విక్రయిస్తున్నారా మంచికోళ్లను విక్రయి స్తున్నారా అని దుకాణాల యజమాను లను క్షుణ్ణంగా అడిగి తెలుసుకు న్నారు అందులో భాగంగా ఈవో నాగేశ్వ రరావు దుకాణదారులతో మాట్లాడుతూ అసలే కోళ్లకు రోగాలు ఉన్నాయి అట్టి కోళ్లను విక్రయించవద్దు అని యజమానులకు తెలిపారు అనంతరం ఆయన పంచాయతీ సిబ్బందితో కలిసి పట్టణంలో గల ప్రతి కోళ్ల దుకాణాల వద్దకు వెళ్లి శానిటేషన్ చేయించుట జరిగిందని ఈవో నందిసెట్టి నాగేశ్వరరావు తెలిపారు అంతే కాకుండా కోళ్లలో అధికంగా ఫ్లూదడ వైరస్ ఉన్నాయని కొంత కాలం చికెన్ కు ప్రతీ ఒక్కరూ చాలా దూరంగా ఉండటం ఆరోగ్యానికి చాలా మంచిదని నందిశెట్టి మీడియాతో తెలిపారు ఈ కార్యక్రమంలో ఈవో నందిశెట్టి నాగేశ్వరరావు పంచాయతీ సిబ్బంది తదితరులు ఆయన వెంట ఉన్నారు.

# లక్కీషా బంజారా యొక్క ప్రతిమను పార్లమెంట్ సెంట్రల్ హాల్లో ప్రతిష్టచాలి

**- లంబాడి హక్కుల పోరాట సమితి -రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు, - అజ్మీరా సుశీల బాయ్**

**కామేపల్లి సూర్య మేజర్ న్యూస్**



ఢిల్లీలో జంతా ర్ మంథర్ వద్ద లంబాడి హక్కుల పోరాట సమితి గిరిజన విద్యార్థి సంగం,టీం, ఏ ల్.హెచ్ పి యాష్ రాష్ట్ర అధ్యచుడు ధరవాత్ గణేష్ నాయక్,గిరిజన విదర్థి సంగం రాష్ట్ర అధ్యచుడు వెంకట్ బంజారా అధ్యారియం లో ఆదేశాల మేరకు సేవాలాల్ మహారాజ్ జయంతిని జాతీయ సెలవుదినంగా ప్రకటించాల నే ప్రధాన డిమాండ్తో చలో న్యూఢిల్లీ జంతర్ మంతర్ కార్యక్రమం మహా ధర్నా నిరసన ధర్నా కార్యక్రమం విజయవంతమైంది. లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు అజ్మీర సుశీల భాయ్, మాట్లాడుతూ, .కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు మా ప్రత్యేక డిమాండ్ :సూర్ వీర్ సేవాలాల్ మహారాజ్ జయంతి ఫిబ్రవరి 15వ జాతీయ సెలవు దినంగా ప్రకటించాలి సేవాలాల్ మహారాజ్ జయంతి దేశవ్యాప్తంగా జరుపుకోవడనికి1000 కోట్లు బడ్జెట్ కేటాయించాలి.ప్రతి నియోజకవ ర్గంలో సేవాలాల్ మంది రం ఏర్పాటుకు ప్రభుత్వం భూమి 5 ఎకరాలు మరియు ప్రతి మండలంలో రెండు ఎకరాలు చొప్పున సేవాలాల్ మం దిరం కోసం ఐదు కోట్లు రూపాయలు ప్రభుత్వం కేటా యించాలి. 3) సేవాలాల్ మహారాజ్ జీవిత చరిత్రలను పాఠ్యపుస్తకాలలో చేర్చాలి. 4) లక్కీషా బంజారా యొక్క ప్రతిమను పార్లమెంట్ సెంట్రల్ హాల్లో ప్రతిష్టచాలి. 5) బంజారా బిడ్డలు మాట్లాడే గోరుబోలి భాషను భారత రాజ్యాంగం 8వ షెడ్యూల్లో చేర్చాలి. హాతీ రాం బానోజీ మఠానికి సంబంధించిన ఆస్తులను కాపా డాలి హాతీ రాం బానోజీ ట్రస్టుబోర్డును ఏర్పాటు చేయాలి టీ టీ డి బోర్డులో బంజారా బిడ్డలకు అవకాశం ఇవ్వాలి, లంబాడి హక్కుల పోరాట సమితి గిరిజన విద్యార్థి సంఘం అందరూ పాల్గొంటారని, ఈ అంశాలపై కేంద్ర కమిటీ రాష్ట్ర కమిటీ నిర్ణయం తీసుకోవడం జరిగింది, జాతి కోసం,ముందు బహి తరాలకోసం,జాతి సంకృతి సంప్రయాల ంకోసం కష్టపడేవారు,కొందరు మాత్రమే ఉంటా రని,ఈ సందర్భంగా చెప్పారు. ఈ కార్యక్రమంలో లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు అజ్మీర సుశీల బాయ్, ఎల్ హెచ్ పి ఎస్ ఇల్లందు నియోజ కవర్గ ఇన్చార్జి తేజావత్ స్వాతి బాయ్ ,ఖమ్మం జిల్లా అధ్యక్షుడు తేజవత్ రాందాష్ నాయక్,అజ్మీరా మాన్ సింగ్ నాయక్,గిరిజన విదర్థి సంగం మూడ్ బాలజీ నాయక్, పాల్గొన్నారు..

# కిష్టారం ఓసి ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి..

**-ఐ.ఎన్.టి.యు.సి బ్రాంచ్ సెక్రెటరీ తీగల క్రాంతి కుమార్**

**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:**

కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ రజాక్ ఆదేశాల మేరకు కిష్టారం ఓసి లో ఉద్యోగులు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని వాటిని పరిష్కరించాలని కోరుతూ ఫిట్ సెక్రటరీ బాలాజీ ఆధ్వర్యంలో కిష్టారం ఓసి మేనేజర్ రామకృష్ణ కు బ్రాంచ్ సెక్రటరీ తీగల క్రాంతికుమార్ బుధవారం వినతిపత్రం అందించారు. తీగల క్రాంతికుమార్ మాట్లాడు తూ కిష్టారం ఓసికి నిర్దేశించిన బొగ్గు ఉత్పత్తి వార్షిక లక్ష్యం 51 రోజుల ముందుగానే సాధించినందుకు ఉద్యోగులకు ఐఎన్టీయూసీ యూనియన్ తరపున అభినందనలు తెలియజేశారు. కిష్టారం ఓసిలో కంపెనీ మిషనరీ ప్రవేశపెట్టాలని , ఐ.ఈ.డి నామ్స్ ప్రకారం మ్యాన్ పవర్ సర్దుబాటు చేయాలని , డస్ట్ నియంత్రణ చర్యలు చేపట్టాలని , కన్వీన్స్ వెహికల్స్ ఏర్పాటు చేయాలని , యాక్టింగ్ చేసే ఉద్యోగులకు యాక్టింగ్ మాస్టర్ ఇవ్వాలని , నాణ్యమైన షూస్ , వర్షు కోట్లు , రేడియం జాకెట్స్ , వాటర్ బాటిల్స్ ఇప్పించాలని మరియు డి.ఎల్.ఆర్ ఉద్యోగులకు క్యాంటీన్



సౌకర్యం కల్పించాలని కోరారు. కిష్టారం ఓసి మేనేజర్ సానుకూలంగా స్పందించి సమస్యల పరిష్కారాన్ని కృషి చేస్తానని హామీ ఇచ్చారని తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో సంక్షేమ అధికారి సందీప్ , ఐ.ఎన్.టి. యు.సి సెంట్రల్ కమిటీ నాయకులు అశ్వక్ , దొంతిమళ్ల శ్రీనివాస్ , గడల రాజశేఖర్ , అఫ్రోజ్ , నజీర్ , బొక్క శీను , యాకూబ్ , రామ్ సాగర్ , రాజశేఖర్ , శుక్రు , గుడిపల్లి శ్రీనివాస్ , బాజీ , హమీద్ , మేడి పల్లి శ్రీనివాస్ , అన్వర్ ముఖ్య నాయకులు ఉద్యోగస్తులు పాల్గొన్నారు.

# ఎస్ హెచ్ ఓగా ట్రైనీ ఐపీఎస్ రిత్విక్ సాయి

**మధిర, సూర్య మేజర్ న్యూస్:**



మధిర ఎస్ హెచ్ ఓ గా ట్రైనీ ఐపీఎస్ రుత్విక్ సాయి బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఇటీవల ఐపీఎస్ ట్రైనింగ్ పూర్తి చేసుకొని మూడు నెలల కాలం పాటు ఏదో ఒక పోలీస్ స్టేషన్లో ఎస్హెచ్ఓ గా విధులు నిర్వహించే భాగంలో మధిర కు ఎస్ హెచ్ ఓ గా ఆయనను నియమించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా సూర్యప్రతినిధి తో ఆయన మాట్లాడుతూ... ఈ మూడు నెలల కాలంలో మధిర స్టేషన్ పరిధిలో ఉండే లా అండ్ ఆర్డర్ అదుపులో ఉంచుతానని అలాగే ట్రాఫిక్ అంతరాయాలు లేకుండా యువత మత్తు పదార్థాలకు బానిస కాకుండా త్రిబుల్ రైడింగ్ పై చట్టపరంగా చర్యలు తీసుకుంటానని, గాంజా అమ్మిన, కొన్న చట్టపరంగా చర్యలు తీసుకోబడతాయని తెలిపారు.

# ఇమ్యునైజేషన్ కార్యక్రమం పరిశీలన

**బోనకల్, సూర్య (మేజర్ న్యూస్ ):**



మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, ముష్టికుంట గ్రామంలోని ఆరోగ్య ఉప కేంద్రంలో రొటీన్ యునైజేషన్ కార్యక్రమాన్ని జిల్లా వ్యాక్సిన్ లాజిస్టిక్ మేనేజర్ డివిఎల్ఎం రమణ బుధవారం పరిశీలించారు. వాక్సినేషన్ రికార్డు పరిశీలన, టీకాలు వివరాలు గడువు తేదీలు పరిశీలించారు. వాక్సినేషన్ యొక్క ప్రొటెన్సీ వివియం లను పరిశీలించారు. జాతీయ ఆరోగ్య పథకం లకు సంబంధించి రికార్డ్స్ ను ఎప్పటికప్పుడు ఏఎన్ఎంలు అప్డేట్ చేయాలని సూచించారు. వ్యాక్సిన్ కొరకు వచ్చిన వారికి టీకాల వల్ల ఎటువంటి వ్యాధులు ధరిచేరవో వివరించాలన్నారు. గ్రోత్ రికార్డులో ప్రతినెల బిడ్డ ఎదుగుదలను నమోదు చేసి తక్కువ బరువు ఉన్న వారిని మండల ప్రాథమిక వైద్యాధికారి వద్దకు పంపాలని సూచించారు. క్రమం తప్పకుండా పిల్లలకు టీకాలు వేయాలని వైద్య సిబ్బంది సూచించారు.ఈ కార్యక్రమంలో మండల ప్రాథమిక వైద్యాధికారి డా. వేముల, ఇంచార్జ్ సామాజిక ఆరోగ్య అధికారి దానయ్య, ఏఎన్ఎంలు, అంగన్వాడీలు, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# స్కూటీని ఢీ కొట్టిన బైక్

**- వృద్ధుడికి తీవ్ర గాయాలు.**

**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....**



పెనుబల్లి మండలంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో వృద్ధుడికి తీవ్ర గాయాల య్యాయి. పెనుబల్లి మండలం గౌరారం టోల్ ప్లాజా సమీపంలో స్కూటీ బైక్ ఢీ కొట్టడంతో వియం బంజర్ గ్రామానికి చెందిన వృద్ధుడు సున్నం ముత్యాలు కి తీవ్ర గాయాలయ్యాయి. సున్నం ముత్యాలు అన్నపురెడ్డిపల్లి నుండి వియం బంజర్ కు స్కూటీ పై వస్తుండగా ఉప్పలచిలక గ్రామానికి చెందిన సానిక శేషగిరి పొలం నుండి రోడ్డు ఎక్కుతూ స్కూటీనిఢీకొట్టడంతో ప్రమాదం చోటుచేసుకుందని బాధితులు తెలిపారు. స్థానికులు సమాచారంతో 108 వాహనంలో పెనుబల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రాథమిక చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం కొత్తగూడెం తరలించారు. ఈ ఘటనపై బాధితుడు కుమారుడు సున్నం సురేష్ వియం బంజర్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడంతో ఎస్ ఐ కే. వెంకటేష్ విచారణ చేపట్టారు.

# మట్టూరి సీతారత్నంకి నివాళులర్పించిన మంత్రి తుమ్మల

**కల్లూరు, ఫిబ్రవరి12(సూర్య న్యూస్):**

మండల పరిధి లింగాల గ్రామానికి చెందిన మట్టూరి భద్రయ్య మాజీ సర్పంచ్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు, దీనితో వారి సతీమణి సీతారత్నం కూడా ఆకస్మికంగా మరణించడంతో విషయం తెలుసుకున్న తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ,సహకార, మార్కెటింగ్ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు లింగాలలోని వారి కుటుంబానికి వెళ్లి మట్టూరి భద్రయ్య, సీతారత్నం కి పుష్పాంజలి ఘటించి, వారి కుటుంబానికి మనోధైర్యం కల్పించి, ఓదార్చినారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు పసుమర్తి చందర్రావు,పొట్రూ సత్యం, దిరిశాల నరసింహారావు పసుమర్తి మోహన్రావు, చెన్నూరు గోపాలరావు, టేకులపల్లి రవి, లింగాల కాంగ్రెస్ నాయకులు దేవరపల్లి వెంకటేశ్వరరావు, మట్టూరు జనార్ధన్, ఏనుగు సత్యంబాబు తదితరులు పాల్గొన్నారు.



సూర్య
www.suryaa.com
గురువారం 13 ఫిబ్రవరి 2025

# హైదరాబాదులో ఈనెల 18న జరిగే గ్రామీణ వైద్యుల మహా సభకు భారీగా తరలి రావాలి

### -ప్రతి గ్రామీణ వైద్యుడు తప్పనిసరిగా హాజరు కావాలి, -గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు పిట్టల







**ఖమ్మం (సూర్య బ్యూరో):**

ఈనెల 18వ తేదీన అనుభవ వైద్యుల సంఘాల సమాఖ్య ఆధ్వర్యంలో జరిగే మహాసభకు ఉమ్మడి జిల్లాలోని గ్రామీణ వైద్యులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు పిట్టల నాగేశ్వరరావు పిలుపునిచ్చారు. బుధవారం ఖమ్మంలోని గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం జిల్లా కార్యాలయంలో 18 జరిగే మహాసభకు తరలి వెళ్లేందుకు మండల అధ్యక్ష కార్యదర్శులతో సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సమా వేశంలో ఆయన పాల్గొని మాటా ్లడుతూ ప్రస్తుతం గ్రామీణ వైద్యులపై ఐ ఎం సి డాక్టర్ల దాడులు దాడులు చేసి కేసులు నమోదు చేస్తున్న క్రమంలో వృత్తి పరిరక్షణ కొరకు ఈనెల 18న హైదరాబాదులోని ఇందిరా పార్కులో అనుభవ వైద్యుల సంఘాల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు చొప్పరి శంకర్ ముదిరాజ్ ఆధ్వర్యంలో మహాసభ ఉందని ఈ మహాసభలో గ్రామీణ వైద్యులకు పారామెడి కల్ ద్వారా శిక్షణ,దానికి కావాల్సిన నిధులు విడుదల చేసేందుకు కార్యాచరణ ఉంటుందని తెలిపారు. ఈ మహాసభకు ముఖ్య అతిథులుగా ప్రొఫెసర్ కోదండరాం ,జన విజ్ఞాన వేదిక రాష్ట్ర అధ్యక్షులు రమేష్, ఆర్.ఎం .పి పి.ఎం.పిల అసోసియేషన్ రాష్ట్ర నాయకులు పలువురు ప్రజా ప్రతినిధులు పాల్గొననున్నారని తెలిపారు.

ఈ మహాసభకు ఉమ్మడి ఖమ్మ ం, ఉమ్మడి వరంగల్ జిల్లాల గ్రామీణ వైద్యులు భారీ సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి అనంతారపు వెంకటాచారి, జిల్లా ఉపాధ్యక్షులు నార పోగు సుదర్శన్, గరిడేపల్లి వెంకట్రామయ్య,పోలు రాజు, దాసరి శ్రీనివాసరావు,పెద్ద భాస్కర్, శ్రీనివాసచారి, మురళి ఉపేందర్ పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ ఎన్నికలను పారదర్శకంగా నిర్వహించాలి.....

### - జిల్లా రెవెన్యూ అధికారిణి పద్మశ్రీ, -ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల సిబ్బందికి శిక్షణ









**ఖమ్మం (సూర్య బ్యూరో):**

జిల్లాలో నిర్వహించు ఉపాధ్యాయ శాసనమండలి ఎన్నిక లను పారదర్శకంగా నిర్వహించాలని జిల్లా రెవెన్యూ అధికారిణి ఏ. పద్మశ్రీ అన్నారు. ఈ నెల 27న జిల్లాలో నిర్వహించనున్న ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ సందర్భంగా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో బుధవారం ప్రిసైడింగ్, సహా య ప్రిసైడింగ్ అధికారులకు పోలింగ్ నిర్వహణపై శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ శిక్షణా కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా రెవెన్యూ అధికారిణి మాట్లాడుతూ ఎన్నికల నిర్వహణలో ప్రతి ఒక్కరికి అనుభవం ఉందని, ఎక్కడా తేలికగా తీసుకోకుండా ఎన్నికల విధులను అధికారులు పకడ్బందీగా నిర్వహించాలని అన్నారు. ఖమ్మం జిల్లాలో 4089 మంది ఉపాధ్యాయ ఓటర్లు ఉన్నారని, వీరి కోసం 24 పోలింగ్ కేంద్రాలను సిద్ధం చేశామని, నిబంధనలు పాటిస్తూ పోలింగ్ సజావుగా జరపాలని అన్నారు. నామినేషన్లు ఉపసంహరణ గడువు ఫిబ్రవరి 13న ముగుస్తుందని, పోటీలో ఉన్న అభ్యర్థుల వివరాలు గురువారం వరకు తెలుస్తా యని అన్నారు. ఎన్నికల విధుల పట్ల ఏవైనా సందేహాలు ఉంటే నివృత్తి చేసుకోవాలని, శిక్షణా కార్యక్రమాన్ని పూర్తిగా సద్వినియోగం చేసుకో వాలని సూచించారు. అంతకుముందు మాస్టర్ ట్రైనర్ లు స్పెషల్ డిప్యూ టీ కలెక్టర్ రాజేశ్వరి, జిల్లా ఉపాధికల్పన అధికారిణి మాధవి లు పోలింగ్ నిర్వహణపై వివరిస్తూ, ఫిబ్రవరి 27న ఉదయం 8.00 గంటల నుంచి సాయంత్రం 4.00 గంటల వరకు శాసనమండలి ఎన్నికల పోలింగ్ జరుగనున్నదని, ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ ప్రక్రియపై సిబ్బంది అవగా హన కల్పించుకోవాలని, ప్రిఫరెన్షియల్ ఓటింగ్ విధానంతో ఎన్నికలు జరుగుతాయని అన్నారు. బ్యాలెట్ బాక్స్ లను ఓపెన్ చేయడం, క్లోజ్ చేయడం, సీల్ చేసే పద్ధతులపై అవగాహనతో ఉండాలని అన్నారు. ఫిబ్రవరి 26న డిస్ట్రిబ్యూషన్ కేంద్రానికి వచ్చి పోలింగ్ డ్యూటీ అలా ట్మెంట్ ఆర్డర్ తీసుకొని సంబంధిత పోలింగ్ కేంద్రం సిబ్బందితో కలిసి పోలింగ్ సామాగ్రి తీసుకోవాలని అన్నారు. అవసరమైన మేర సరైన బ్యాలెట్ పత్రాలు, ఓటరు జాబితా, ఇతర ముఖ్యమైన పోలింగ్ సామాగ్రి చెక్ లిస్ట్ తయారు చేసుకొని అన్ని అందుబాటులో ఉన్నాయో లేదో ఒకటికి రెండుసార్లు పరిశీలించాలని అన్నారు. పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్లు లైన్లో వచ్చేందుకు ఏర్పాట్లు చేయాలని, ఓటు వేసేందుకు వచ్చిన ఓటర్ ను గుర్తించి, జాబితాలో అతని పేరు చెక్ చేసుకోవాలని, ఎడమచేతి చూపుడు వేలుకి ఇంక్ పెట్టాలని అన్నారు. పోలింగ్ లో ఓటు వేసేందుకు గుర్తింపు పొందిన ఐడిని ఓటర్లు తమ వెంట తీసుకుని రావాల్సి ఉంటుందని అన్నారు. ఓటర్ గుర్తింపు జరిగిన తర్వాత పోలింగ్ కేంద్రంలో ఉన్న రెండవ అధికారి ఓటరు వివరాలను నమోదు చేసుకొని, ఓటర్ సంతకం తీసుకొని బ్యాలెట్ పేపర్ జారీ చేయాలని, సంతకం చేయని పక్షంలో బ్యాలెట్ పేపర్ జారీ చేయవద్దని అన్నారు.

బ్యాలెట్ పేపర్, వాయిలెట్ స్కెచ్ పెన్ తో సహా ఓటర్ కు అందిస్తూ అవసరమైతే ఓటింగ్ విధానాన్ని తెలియజేయాలని, ఓటింగ్ కంపార్ట్మెంట్ లో ఓటు వేసి, బ్యాలెట్ పేపర్ ను మడిచి బ్యాలెట్ బాక్స్ లో వేయాల్సి ఉంటుందని, ఈ ప్రక్రియ సజావుగా జరిగేలా పర్యవేక్షించాలని అన్నారు. పోలింగ్ నాడు ఉదయం 7-30 గంటలకు ఖాళీగా ఉన్న బ్యాలెట్ బాక్స్ ను ఏజెంట్లకు చూపించాలని, గ్రీన్ పేపర్ లో ఏజెంట్ల సంతకాలు తీసుకుని సీల్ చేయాలని, బ్యాలెట్ బాక్స్ పై పోలింగ్ కేంద్రం వివరాలు ఉండే విధంగా పేపర్ అతికించాలని, ఓటర్ సీక్రేసి కాపాడేందుకు వీలుగా ఓటింగ్ కంపార్ట్మెంట్లను ఏర్పాటు చేయాలని అన్నారు. పోలింగ్ నాడు ప్రతి రెండు గంటలకు ఒకసారి అంటే ఉదయం 10.00, మధ్యాహ్నం 12.00, 2.00 గంటలకు, పోలింగ్ ముగిసిన తరువాత 4.00 గంటలకు పోలింగ్ జరిగిన వివరాల రిపోర్ట్ పంపాలని అన్నారు. సాయంత్రం నాలుగు గంటల వరకు ఓటర్ స్లిప్పులు ఇచ్చిన ప్రతి ఒక్కరికి ఓటు వేసే అవకాశం కల్పించాలని అన్నారు.

చివరి ఓటర్ ఓటు వినియోగించుకున్న తర్వాత నిబంధనల ప్రకారం బ్యాలెట్ బాక్సులను మూసివేసి సీల్ చేయాలని, ప్రతి ఒక్క సిబ్బంది తన మాన్యువల్ ను ఒకటికి రెండుసార్లు పరిశీలించుకోవాలని , విధులను పక్కాగా నిర్వహిస్తూ ప్రశాంతంగా ఓటింగ్ జరిగేలా చూడాలని అన్నారు. ఈ శిక్షణా కార్యక్రమంలో ఎన్నికల విభాగం పర్యవేక్షకులు స్వామి, కలెక్టరేట్ ఎన్నికల డిటి అన్సారీ, సంబంధిత అధికారులు, పాల్గొన్నారు.

# టీఎన్జీవోస్ డైరీని ఆవిష్కరించిన యూనియన్ కేంద్ర సంఘం అధ్యక్షులు మారం జగదీశ్వర్





**ఖమ్మం, (సూర్య బ్యూరో):**

ఖమ్మం జిల్లా టిఎన్జీవోస్ యూనియన్ 2025 డైరీని టీఎన్జీ వోస్ యూనియన్ కేంద్ర సంఘం అధ్యక్షులు మారం జగదీశ్వర్ ,ప్రధాన కార్యదర్శి ఎస్.ఎమ్ .హుస్సేనీ ముజీబ్ ఆవిష్కరిం చారు. హైదరాబాదులో నాంపల్లిలోని టిఎన్జీవోస్ యూనియన్ కేంద్ర సంఘ కార్యాలయంలో రాష్ట్ర కార్యవర్గ సమావేశంనకు హాజరైన టిఎన్జీవోస్ యూనియన్ ఖమ్మం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు గుంటుపల్లి శ్రీనివాసరావు,కొణిదెన శ్రీనివాస్ ఖమ్మం జిల్లా డైరీ.2025 ని కేంద్ర సంఘం అధ్యక్షులు మారం జగదీశ్వర్ తో ఆవిష్కరింపజేశారు. ఈ సందర్భంగా మారం జగదీశ్వర్ మాట్లాడు తూ, ఉద్యోగులకు ఉపయోగపడే విధంగా 2025 డైరీని రూపొందించిన ఖమ్మం జిల్లా టీఎన్జీవోస్ యూనియన్ కార్యవర్గాన్ని అభినందించారు. ప్రతి ఉద్యోగికి డైరీ చేరేవిధంగా చూడాలని సూచించారు. 2025 డైరీని రూపొందించిన ఖమ్మం జిల్లా టిఎన్జీవోస్ యూనియన్ జిల్లా కార్యవర్గాన్ని కేంద్ర సంఘం కార్యవర్గం, 33 జిల్లాల టీఎన్జీఓస్ యూనియన్ అధ్యక్ష, కార్యదర్శులు వివిధ డిపార్ట్మెంట్ల రాష్ట్ర ఫోరంల అధ్యక్ష, కార్యదర్శులు అభినందించారు. ఈ కార్యక్రమంలో కేంద్ర సంఘం కోశాధికారి రామినేని శ్రీనివాస్, అసోసియేట్ అధ్యక్షులు కస్తూరి వెంకటేశ్వర్లు, ముత్యాల సత్యనారాయణ గౌడ్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు అమరనేని రామారావు కంచర్ల భార్గవ్ చైతన్య మొదలగువారు పాల్గొన్నారు.

# ఆందోళన బాటలో మున్నూరు కాపులు



**ఖమ్మం (సూర్య బ్యూరో):**

బీసీ కులగణనలో మున్నూరు కాపు లను 18 శాతం నుండి 8 శాతం కు తగ్గించడంతో ఆందోళనా బాట పట్టనున్నారు. ఈమేరకు బుధవారం మున్నూరు కాపు వసతి గృహం లో నిర్వహించిన సమావేశంలో సంఘం రాష్ట్ర అధ్యక్షులు కొండా దేవయ్య సూచనల మేరకు దీనికి సంబందించిన పలు నిర్ణయాలు తీసుకున్నారు. దీనిలో భాగంగా ఈనెల 14న మున్నూరు కాపు లలోని అన్ని వర్గాలతోజిల్లా కలెక్టర్ కు,17న ముదిగొండ తహశీల్దార్ లకు వినతి పత్రాలు సమర్పించాలని నిర్ణయించారు. ఈ కార్యక్రమాలను పార్టీలకు అతీతంగా చేపట్టాలని తీర్మానించారు. సమావేశం లో భాగంగా మున్నూరు కాపు సంఘం సీనియర్ నాయకులు గుండాల కృష్ణ మాట్లాడుతూ మున్నూరు కాపుల రిజర్వేషన్ ను తగ్గించడం తగదన్నారు. ఈ విషయమై జరిగే ఆందోళనలో బీసీ కులాలు కలిసి రావాలని కోరారు.

ఈ కార్యక్రమం లో పొదిల రవికుమార్,కొత్తా సీతారాములు, నరాల నరేష్ ,మేకల శ్రీనివాస్,మేకల నాగేందర్ ,జంగిలి రమణ, సత్యాల మధు,మూల గుండ్ల శ్రీహరి, పసుపులేటి నాసరయ్య, పసుపు లేటి వెంకట్, రాపర్తి రాజా,జివీవీ ఎల్ నరసింహ రావు,మాటేటి కిరణ్ , పసుపులేటి శ్రీను,పగడాల నరేందర్, తిరుమల శెట్టి జయప్రకాష్, బొమ్మిశెట్టి రమేశ్ మాటేటి రవి తదితరులు పాల్గొన్నారు.

# జూలూరుపాడులో ప్రభుత్వ జూనియర్ కాలేజీ నిర్మించాలి

## –పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్,ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయాలి

## –ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు పవన్ కుమార్ డిమాండ్

**జూలూరుపాడు, సూర్య(మేజర్ న్యూస్)–**

మండల కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలను నిర్మించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు పెరుమాళ్ళ పవన్ కుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు.బుధవారం ఏర్పాటు చేసిన సమావేశంలో పవన్ కుమార్ మాట్లాడుతూ మండల కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల లేక విద్యార్థులు దూర ప్రాంతాలకు చదువుకునేందుకు వెళ తున్నారని, దింతో సమయం వృధా అవుతుందని తెలిపారు. మండల పరిధిలో పలు గ్రామాల విద్యార్థులకు ప్రభుత్వ కళాశాల పెద్ద సమస్యగా మారిందన్నారు. ప్రభుత్వం కళాశాల నిర్మిచే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. గత మూడేళ్లగా ప్రభుత్వం విద్యార్థులకు ఫీజ్ రియాంబర్స్మెంట్, స్కాలర్షిప్ లు ఇవ్వలేదని,పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్, ఫీజు రియంబర్స్మెంట్ ను వెంటనే విడుదల చేయాలన్నారు. స్కాలర్షిప్, ఫీజు రియంబర్స్మెంట్ సమయానికి అందక విద్యార్థులు అనేక ఇబ్బందులు పడుతున్నారన్నారు.ప్రైవేట్ కళాశాలలో చదువుకునే విద్యార్థులకు కోర్సులు పూర్తయినా స్కాలర్షిప్, రియంబర్స్మెంట్ అందకపోవడంతో ప్రయివేట్ యాజమాన్యం ఫీజులు కట్టాలని ఒత్తిడి



చేస్తున్నారన్నారు. విద్యార్థుల సమస్యలను పరిగణలోకి తీసుకుని ప్రభుత్వం తక్షణమే జూలూరుపాడులో ప్రభుత్వ జూనియర్ కాలేజీ ఏర్పాటు చెయ్యాలని, ఫీజు రియంబర్స్మెంట్, స్కాలర్షిప్ లను విడుదల చేయాలని పవన్ కుమార్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ ముఖ్యనాయకులు శివమని, గణేష్, శ్రీరామకృష్ణ, అఖిల్, నవీన్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# కేసీఆర్ పుట్టినరోజు సందర్భంగా వృక్షార్చన..

## –పోస్టర్ ను ఆవిష్కరించిన మాజీ ఎమ్మెల్యే మెచ్చా.., –ప్రతి ఒక్కరూ మూడు మొక్కలు నాటాలని పిలుపు..

**దమ్మపేట, సూర్య (మేజర్ న్యూస్ ) –**

ఈనెల 17వ తేదీన తెలంగాణ రాష్ట్ర ప్రథమ ముఖ్యమంత్రి, ఉద్యమ నేత కెసిఆర్ పుట్టినరోజు సందర్భంగా ప్రతి ఒక్కరూ వృక్షార్చన కార్యక్రమం లో భాగంగా మూడు మొక్కలను నాటి మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కు జన్మదిన శుభాకాంక్షలు అందించాలని అశ్వారావుపేట నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు మెచ్చా నాగేశ్వరరావు పిలుపునిచ్చారు.

దీనిలో భాగంగా బుధవారం మండల పరిధిలోని తాటి సుబ్బన్న గూడెం గ్రామంలో ఆయన నివాసంలో వృక్షార్చన పోస్టర్ ను ఆవిష్కరించారు.అ నంతరం అయన మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ పుట్టినరోజు ను పురస్కరించుకొని రాష్ట్ర మాజీ మంత్రి, టిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపుమేరకు మాజీ రాజ్యసభ సభ్యులు సంతోష్ రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించే వృక్షార్చన కార్యక్రమంలో ప్రతి ఒక్కరు పాల్గొనాలన్నారు. ఈ క్రమంలోనే ప్రతి ఒక్కరూ మూడు మొక్కలను నాటి సెల్ఫీలు దిగి 9000365000 నెంబర్ కు వాట్సాప్



పెట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రైతుబంధు సమితి మాజీ అధ్యక్షులు రావు జోగేశ్వరరావు, నియోజ కవర్గ నాయకులు సోయం వీరభద్రం, మండల ప్రధాన కార్యదర్శి దొడ్డా రమేష్, ఉపాధ్యక్షులు గాజు బోయిన ఏసుబాబు, మాజీ సర్పంచ్ ఉయ్యాల చిన్న వెంకటేశ్వరరావు, మాజీ ఎంపీటీసీ తూతా నాగమణి, యార్లగడ్డ శ్రీనివాసరావు, పాకనాటి శ్రీనివాసరావు, పర్వత నేని అప్పారావు, పిట్టల లాలు, నాగేశ్వరరావు, ఐదు మండలాల హరిత సేన అధ్యక్షులు పాల్గొన్నారు.

# భూగర్భ జల శాఖ ల్యాబ్‌ను సందర్శించిన బేబీమూన్ విద్యార్థులు

**ఖమ్మం టౌన్, సూర్య న్యూస్:**

ఖమ్మం నగరంలోని బేబీమూన్ పాఠశాల విద్యార్థులు క్షేత్ర పర్యటనలో భాగంగా బుధవారం భూగర్భజల శాఖ ల్యాబ్ ను సందర్శించారు. భూగర్భ జల స్థాయి, నీటి సాంద్రతను నీటిలోని లవణాల స్థాయిని, ఫ్లోరిన్, పి హెచ్ విలువలు పలు అంశాలను ల్యాబ్ లో ఏ విధంగా పరీక్షిస్తారు ఏ విధంగా వాటిని విశ్లేషిస్తారు అనే విషయాన్ని అక్కడి సైంటిస్టులను అడిగి 9వ తరగతి విద్యార్థులు నేర్చుకోవడం జరిగినది. ఈ సందర్భంగా భూగర్భ జల శాఖ అధికారులు విద్యార్థులకు భూగర్భ జల సంరక్షణ, కాలుష్యం వాటి నివారణ వంటి అంశాలపై చక్కటి వివరణను అందించి అవగాహన కల్పించారు. ఫ్లోరిన్ టెస్ట్, ఫ్లోరిన్ టెస్ట్, సోడియం పొటాషియం, మెగ్నీషియం, నీటి విద్యుత్ వాహకత వంటి పరీక్షలను, నిర్వహణ విధానాన్ని వారికి చక్కగా వివరించి విద్యార్థులతో పరీక్షలు చేయించి వారికి క్షేత్రస్థాయిలో అవగాహన కల్పించారు .ఈ విధంగా పాఠ్యాం శాలను స్వయంగా చేసి నేర్చుకోవటం చాలా బాగుంది అని విద్యార్థులు అన్నారు. క్షేత్రస్థాయికి తీసుకెళ్ళి పాఠ్యాంశాలను బోధిస్తున్నటువంటి పాఠశాల యాజమాన్యాన్ని ప్రత్యేకించి వారు కొని యాడారు.





అదే విధంగా ఇంకుడు గుంతల ప్రాముఖ్యతను మరియు పరి శుభ్రమైన నీటిని వినియోగాన్ని ఏ విధంగా భవిష్యత్తులో నీటిని ఆదా చేసుకోవాలి , భవిష్యత్ తరాలకు అందించాలి అనే అంశాలపై సుదీర్ఘంగా చర్చించడం జరిగినది. దీనిపై విద్యార్థులు వారికి ధన్యవాదములు తెలిపినారు.



క్షేత్రస్థాయిలో నీటి సాంద్రత నీటి వన రుల విలువలను విద్యార్థులకు అవగా హన కల్పించిన భూగర్భ జల శాఖ అధి కారులకు పాఠశాల యాజమాన్యం ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.

# నేడే అమ్మవారుల ప్రతిష్ట కార్యక్రమం

**అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్)–**



మండల కేంద్రంలో గ్రామ దేవతలు శ్రీ శ్రీ ముత్యాలమ్మ తల్లి, శ్రీశ్రీ కంచు పెద్దమ్మ తల్లి, శ్రీ పోతురాజు లకు గురువారం ప్రతిష్ట కార్యక్రమం హరిహర ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు ఆలయాల అభివృద్ధి ప్రదాత మార గాని శ్రీనివాసరావు ఆధ్వర్యంలో నిర్వహిస్తు న్నారు. మంగళవారం నుండి ప్రారంభమైన ప్రతిష్టా కార్యక్రమాలలో భాగంగా బుధవారం విగ్రహమూర్తులకు పంచామృత అభిషేకాలు నిర్వహించారు. అనంతరం గ్రామంలో గ్రామ సేవ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అభివృద్ధి ప్రదాత మారగాని శ్రీనివాసరావు మాట్లాడుతూ గురువారం ఉదయం గం 10: 17 నిమిషాలకు నూతనంగా నిర్మించిన మూడు ఆలయాలు లాకావత్ బజార్లోని శ్రీ శ్రీ ముత్యాలమ్మ తల్లి, దారావత్ బజార్లోని శ్రీశ్రీ కంచు పెద్దమ్మ, వడ్డెర కాలనీలోని శ్రీ శ్రీ ముత్యాలమ్మ తల్లి అమ్మవార్ల ప్రతిష్టా నిర్వహించబడుతుందన్నారు. ప్రతిష్ట అనం తరం భక్తులకు అమ్మవార్ల నిజరూప దర్శనం, అన్న ప్రసాద వితరణ కార్యక్రమం ఏర్పాటు చేస్తున్నామన్నారు. భక్తులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవార్లను దర్శించుకొని తీర్థప్రసాదాలు స్వీకరించాలని కోరారు.



# ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలను ప్రజల ముంగిట ఉంచాలి

## –ఎమ్మెల్యే జారె ఆదినారాయణ.

**దమ్మపేట, సూర్య (మేజర్ న్యూస్ ) –**





తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న అనేక సంక్షేమ పథకాలను ప్రజలలోకి తీసుకెళ్లి వారికి తెలియ చేయా లని అశ్వారావుపేట నియోజక వర్గ శాసన సభ్యులు జారె ఆదినారాయణ అన్నారు. మండల పరిధిలోని గండుగుల పల్లి గ్రామంలో ఉన్న ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఇటీవల నూతనంగా ఎన్నికైన గ్రామ కమిటీ సభ్యులతో బుధవారం సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో కలసి కట్టుగా పనిచేసి పార్టీ విజయానికి కృషి చేయాలన్నారు. ఈ క్రమంలోనే ప్రజా సమస్యలు పరిష్కార దిశగా ప్రతి ఒక్క పార్టీ సభ్యుడు పనిచేసి ప్రజల అభిమానాన్ని సొంతం చేసుకొని ప్రజలతో మమేకమై ఉండాలని అన్నారు ఈ దిశలోనే స్థానిక ఎన్నికలలో పార్టీ సూచించిన అభ్యర్థుల గెలుపుకు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మద్దిశెట్టి సత్యప్రసాద్, దిశ కమిటీ సభ్యురాలు సొంగా ఏసుమణి, మండల కాంగ్రెస్ నాయకులు కొయ్యల అచ్యుతరావు, యర్రగొర్ల రాదయ్య, కోటగిరి సత్యాంబాబు, మన్నెం అప్పారావు, పర్వతనేని ప్రసాద్, చిన్నశెట్టి యుగంధర్, పగడాల రాంబాబు, కక్కిరాల రమేష్, మడకం రాజేష్, సాయల నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్లపై ఆక్రమణల తొలగింపు

**సూర్య ప్రతినిధి ఖమ్మం**



బుధవారం పట్టణ ప్రణాళిక అధికారులు, సిబ్బంది, ఉద్యానవన అధికారిని, విపత్తు నివారణల సిబ్బంది తో కలిసి ఎన్టీఆర్ సర్కిల్ నుంచి ఐటీ హబ్ వరకు, ఐటీ హబ్ నుండి రోటరీ నగర్ వరకి రోడ్డును ఆక్రమించి పెడుతున్నటువంటి దుకాణాలను,పండ్ల వ్యాపారు లను కూరగాయల వ్యాపారులు, తోపుడుబండ్లని తొలగించడం జరిగి నది. రోడ్డు మీద పెట్టి అమ్మడం వల్ల వచ్చి పోయే వాహనదారులకు ఇబ్బంది కలగటంతో పాటు ట్రాఫిక్ జామ్ అవుతుందని అందువల్ల ఎవరు రోడ్లమీద పెట్టి అమ్మొద్దని సూచించడం జరిగినది.

## పంచకట్టు వేడుకలో పాల్గొన్న జిల్లా కాంగ్రెస్ నేత లేళ్ల వెంకటరెడ్డి



**జూలూరుపాడు, సూర్య(మేజర్ న్యూస్)–** మండలంలోని పెద్దహరిజనవాడ గ్రామంలో మోదుగు సుప్రీం అనూష కుమారుడు, కుమార్తె లకు పంచెకట్టు, ఓణి అలంకరణ వేడుకను బుధవారం నిర్వహించారు. ఈ వేడుకకు జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు లేళ్ల వెంకటరెడ్డి ముఖ్య అతిథిగా హాజరై చిన్నారులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారుడు, కాంగ్రెస్ నాయకులు వేల్పుల నరసింహారావు, మోదుగు రామకృష్ణ, పోతురాజు నాగరాజు ,కోట కుమార్ బాబు, పత్తిపాటి యోహాను, ఇల్లంగి సుందర్ రావు, స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## చిన్న మేడారంలో వనదేవతలను దర్శించుకున్న ఎమ్మెల్యే కోరం సతీమణి



**ఇల్లందు సూర్య ( మేజర్ న్యూస్)–** ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య సతీమణి కోరం లక్ష్మి బుధవారం నాడు చిన్న మేడారం జాతర లో సమ్మక్క, సారలమ్మలను దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆమె వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు సీనియర్ అడ్వకేట్ సువర్ణపాక సత్యనారాయణ, మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ హరికృష్ణ, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మాదిగ జేఏసీ వర్కింగ్ ప్రెసిడెంట్ ఆదూరి రవి, ఇల్లందు మండల సిపిఐ పార్టీ నాయకులు వడ్ల శ్రీను, జగ్గాని అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని జయప్రదం చేయండి

### సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ నేత అవునూరి మధు



**కొత్తగూడెం సింగరేణి,సూర్య(మేజర్ న్యూస్)–** ఆరు గ్యారెంటీల అమలు, ప్రజా సమస్యల పరిష్కారం, ప్రజాస్వామిక హక్కుల కోసం ఈ నెల 20న చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు అవునూరి మధు పిలుపునిచ్చారు. బుధవారం జిల్లా కేంద్రంలో రైటర్ బస్తీలోని ఐఎఫ్టియు కార్యాలయంలో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ డివిజన్ ముఖ్యుల సమావేశం న్యూడెమోక్రసీ జిల్లా సహాయ కార్యదర్శి గౌని నాగేశ్వరరావు అధ్యక్షతన జరిగింది. ఈ స్సందర్భంగా మధు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 14 నెలలు అవుతున్న ఇంటింటా సౌభాగ్యం ఇందిరమ్మ ఇల్లు అంటూ ప్రగల్బాలు పలికిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటివరకు ఒక్కరికి కూడా ఇందిరమ్మ ఇండ్లు పథకం గాని,అర్హులైన పేదవారికి రేషన్ కార్డుల పంపిణీ గాని చేయలేదని వారి విమర్శించారు. ఏడో గ్యారెంటీ ప్రజాస్వామ్య హక్కు పేరుతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం నేడు బూటకపు ఎన్ కౌంటర్ల పేరుతో ప్రశ్నించే వారిని ఉపా కేసులతో అక్రమ అరెస్టుల పేరుతో నిర్బంధిస్తుందని, అరెస్టులు చేస్తుందని టీఆర్ఎస్ ప్రభుత్వానికి కాంగ్రెస్ ప్రభుత్వానికి ఏమాత్రం తేడా లేదని వారు విమర్శించారు. పోడు భూములకు పట్టాలివ్వకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని కౌలు రైతులకు రూ 15వేలు ఇస్తామని ఇప్పటివరకు ఆ పథకాన్ని అమలు చేయడం లేదన్నారు. విద్యార్థులకు రియంబర్స్మెంట్ రాక సర్టిఫికెట్లు మొత్తం కాలేజీలలోనే యాజమాన్యం పెట్టుకుని విద్యార్థులను వేధిస్తున్నారని, లక్షల ఉద్యోగాలు ఇస్తామని చెప్పడంతో అనేకమంది నిరుద్యోగులు లక్షల రూపాయలు పెట్టి కోచింగ్ తీసుకుంటే ఉద్యోగ నోటిఫికేషన్లు లేకపోవడం వలన ఆత్మహత్య చేసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని ఆయన అన్నారు. మహిళలకు గ్యాస్ పథకం గృహ లక్ష్మీ పథకం మహాలక్ష్మి లాంటి పథకాలు పెట్టి ఒక్క పథకాన్ని కూడా అమలు చేయడం లేదని విమర్శించారు. తెలంగాణ కోసం కొట్లాడిన తెలంగాణ ఉద్యమకారులకు భూమి ఇస్తామని తెలంగాణ ఉద్యమ సమయంలో ముందు వరుసలో నిలబడ్డ మీడియా మిత్రులకు ఇంటి స్థలము ఇండ్లు నిర్మిస్తామని ఇచ్చిన హామీని పట్టించుకోవడంలేదని ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలని వారన్నారు. కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికుల్ని పర్మినెంట్ చేయాలని వారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన 420 హామీలను పకడ్బందీగా అమలు చేయాలని లేనిపక్షంలో నిరంతరం ప్రజల తరఫున న్యూడెమోక్రసీ పోరాడుతూనే ఉంటుందని ఈ సమస్యల పరిష్కారం కోసం ప్రజాస్వామ్య హక్కుల పరిరక్షణ కోసం ఈ నెల 20న చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని అధిక సంఖ్యలో పాల్గొని కార్మికులు కర్షకులు మేధావులు జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో భారత కార్మిక సంఘాల సమాఖ్య (ఐఎఫ్టియు) జిల్లా ప్రధాన కార్యదర్శి జె సీతారామయ్య, సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా సహాయ కార్యదర్శి గౌని నాగేశ్వరరావు, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎస్కే ఉమర్, ఐఎఫ్టియు జిల్లా సహాయ కార్యదర్శి ఎన్ సంజీవ్ కోశాధికారి మల్లికార్జున్ రావు, ప్రగశీల మహిళా సంఘం జిల్లా నాయకురాలు జె.మంజుల,జిల్లా,డివిజన్ స్థాయి నాయకులు అలీముద్దీన్, మారుతి రావు, సురేష్, రమేష్, సంధ్య, రాములు, నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

## వైవిధ్యాలే కొత్త జాతులకు మూలాధారాలు : డాక్టర్ చైతన్య చరకన



**ఇల్లందు సూర్య (మేజర్ న్యూస్) –** ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఇల్లందు నందు వృక్షశాస్త్ర మరియు జంతు శాస్త్ర శాఖలు సంయుక్తంగా జూమ్ ఆన్లైన్ ద్వారా డార్విన్ డే ను జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ లోని తూర్పుగోదావరి జిల్లా గణపవరంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల నందు వృక్షశాస్త్ర సహాయక ఆచార్యులుగా పనిచేస్తున్న డాక్టర్ చైతన్య చరకన గూగుల్ మీట్ ద్వారా విద్యార్థులతో ముచ్చటించారు. డార్విన్ ప్రతిపాదించిన జీవపరిణామ సిద్ధాంతం ప్రకృతిలో జీవజాతులు వేటికవే ఏకకాలంలో రూపొందినట్లు ఎంతో కాలం నమ్ముతూ వచ్చిన ప్రజానీకానికి అదంతా వాస్తవం కాదని ఒక మాతృక నుంచి సకల జీవరాశులు క్రమానుగతంగా పరిణామం చెందుతూ ఏర్పడ్డాయని, ఈ చర్య అనంతంగా కొనసాగుతుందని మొట్టమొదట వివరించినవాడు డార్విన్ అని, ఆధునిక కాలంలో డార్వినిజం చాలా మార్పు తెచ్చిందని మూఢనమ్మకాలను విభేదించడంలో కూడ డార్వినిజం కీలకపాత్ర పోషించిందని మనిషిని దేవుడు సృష్టించలేదని సిద్ధాంతాలను తెర మీదకి వచ్చిందని డార్విన్ రాసిన ప్రపంచ ప్రసిద్ధి పొందిన 'ద ఆరిజిన్ ఆఫ్ స్పీసీస్ సిద్ధాంతాన్ని తన నేచురల్ సెలక్షన్' అనే గ్రంథంలో వెలువరించాడని పరిణామ సిద్ధాంతం ప్రకారం జీవజాతుల మధ్య సంఘర్షణ ఉంటుందని, సజాతి సంఘర్షణ ,విజాతి సంఘర్షణ ,ప్రకృతిలో సంఘర్షణ ఉంటుందని ,ఈ సంఘర్షణలో నెగ్గినవే ప్రకృతి ఎన్నిక చేసిన సార్థతమ జీవులని , ఇవే మనుగడ సాగిస్తాయని ఈ జీవులలోని వైవిధ్యలే తర తరాలుగా మారుతూ పోగా కొత్త జాతులకు మూలాధారాలు అవుతున్నాయనే సిద్ధాంత ప్రతిపాదన చేసిన డార్విన్ భౌతిక శాస్త్రవేత్త ఆని, జీవశాస్త్ర వేత్తలని ప్రభావితం చేసి ఆధునిక శాస్త్ర విజ్ఞానానికి ఎన్నో మలుపులు వేసిన డార్విన్ లేకపోయినా ఆయన ప్రతిపాదించిన జీవ పరిణామ సిద్ధాంతం ఎప్పటికీ నిలిచి ఉంటుందని విద్యార్థులకు తెలియచేసారు. ఈ కార్యక్రమంలో కార్యక్రమ నిర్వాహకులు పి కృష్ణవేణి, డాక్టర్ ఎం వెంకటేశ్వరరావు ,ఇన్చార్జి ప్రిన్సిపల్ టి ప్రభాకర్ రావు, డాక్టర్ బి శ్రీదేవి,డాక్టర్ బి నాగేశ్వరావు , పి వెంకటేశ్వర్లు, జి శేఖర్ ,టి రాజు, టి సురేందర్,ఎస్ ఈశ్వర్, డాక్టర్ రాజు ,డి వెంకటేశ్వర్లు, పి లక్ష్మణరావు వై సుజాత, విద్యార్థులు పాల్గొన్నారు.

## బీ సీ లకుస్థానిక సంస్థల్లో 42 శాతం కేటాయిస్తూ చట్టం చేయాలి

### జాతీయ బీసీ సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి కొదుమూరి సత్యనారాయణ



**కొత్తగూడెం సూర్య(మేజర్ న్యూస్)–** రాష్ట్రంలో బీసీలకు స్థానిక సంస్థలలో 42 శాతం రిజర్వేషన్ చట్టం చేయాలని ప్రభుత్వం తన చిత్తశుద్ధిని కనబరచాలని –జాతీయ బీసీ సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి కొదుమూరి సత్యనారాయణ డిమాండ్ చేసారు. బుధవారం కొత్తగూడెం క్లబ్ లో జరిగిన జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా కమిటీ లో సత్యనారాయణ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ పట్ల అవలంబిస్తున్న విధానాలను ఖండిస్తూ కామారెడ్డి డిక్లరేషన్ లో ప్రకటించిన విధంగా గత కొంతకాలంగా కాంగ్రెస్ ప్రభుత్వం చర్యలను క్షుణ్ణంగా పరిశీలిస్తే బీసీలకు ఇచ్చే రిజర్వేషన్ తప్పించుకోవడానికి అనేక మార్గాలను వెతుకుచున్నట్లుగా ఉందని ప్రభుత్వాన్ని ఎద్దేవా చేశారు. సంవత్సన్నారా కాలంగా బీసీలు పెద్ద ఎత్తున ఉద్యమిస్తే జనాభా బీసీ కులగనలను చేయలేదని, బీసీల జనాభాను తక్కువ చూపిస్తూ ఓసిల జనాభాను ఎక్కువ చూపిస్తూ బీసీ రిజర్వేషన్లు తగ్గించే విధంగా కుట్రపన్ని న విధానాన్ని బీసీ సమాజం చూస్తోందని స్థానిక సంస్థల ఎన్నికల్లో సరైన గుణపాఠం చెప్తామని హెచ్చరించారు. జాతీయ బీసీ సంక్షేమ సంఘం భద్రాద్రి జిల్లా కురిమెల్ల శంకర్ ఈ రాష్ట్రంలో ఓసిల జనాభాను పెంచి చూపిస్తూ ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ కాపాడుకోవడానికి ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాన్ని విరమించుకోవాలన్నారు. రాష్ట్రంలో సగభాగం జనాభా ఉన్న బీసీలకు బీసీ సబ్ ప్లాన్ ప్రకటించాలని రెక్టిఫై చేసి సరి చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జిల్లా ప్రధాన కార్యదర్శి భూపతి శ్రీనివాసరావు మాట్లాడుతూ రాష్ట్రంలో రేవంత్ రెడ్డి ప్రజలను మభ్యపెట్టి గద్దెనెక్కాడని ఇవాళ బీసీలను జనాభా తక్కువ చేసి చూపిస్తూ బీసీ రిజర్వేషన్లు గండి కొట్టాలని చూస్తోందని ఇదే పద్ధతి కొనసాగిస్తే రేపు జరగబోయే స్థానిక సంస్థలు ఎన్నికల్లో తగిన గుణపాఠం జరుగుతుందని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆర్గనైజింగ్ సెక్రటరీ గుమలాపురం సత్యనారాయణ, జిల్లా ఉపాధ్యక్షులు, మాజీ కౌన్సిలర్ పల్లపు లక్ష్మణ్, జిల్లా నాయకులు కాసోజు రామాచారి, తదితరులు ప్రసంగించారు.

## గ్రామపంచాయతీ కార్మికులకు పాత వేతనాలు చెల్లించాలి

### రాష్ట్ర పంచాయితీ రాజ్ కమిషనర్ నీ కలిసిన సీఐటీయూ ప్రతినిధి బృందం..



**లక్ష్మీదేవి పల్లి, సూర్య(మేజర్ న్యూస్)–** మండలంలో గత పది రోజులు సమ్మె చేసిన ఆరు పంచాయితీ కార్మికుల జీతాలు చెల్లించే విషయంలో ఇటీవల కలక్టరేట్ ధర్నా అన్నతరం జిల్లా పంచాయతీ అధికారి రాష్ట్ర కమిషనర్ కి రాతపూర్వకంగా జీతాల విషయంలో తెలియజేస్తున్నామని చెప్పిన వెంటనే భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి బృందం హైదరాబాదులో ఉన్న రాష్ట్ర పంచాయతీరాజ్ కమిషనర్ని సీఐటీయూ ప్రతినిధి బృందం కలిసి పాత వేతనాలు చెల్లించాలని వినతి పత్రం అందజేసారు. అనంతరం జిల్లా సహాయ కార్యదర్శి డి వీరన్న మాట్లాడుతూ ఈనెల 1 త్రిడి నుండి 11వ తారీకు వరకు పాత జీతాలు చెల్లించాలని కోరుతూ ఆరు గ్రామపంచాయతీలో కార్మికులు సమ్మె చేయడం జరిగిందని.. అట్టి జీతాల సమస్య పరిష్కరించాలని స్థానిక పంచాయతీ అధికారులకు మండల అధికారికి, జిల్లా గ్రామపంచాయతీ అధికారికి, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ కి విన్నవించుకున్నప్పటికీ ఎటువంటి స్పందన లేదని ఆవేదన వ్యక్తం చేసారు. గత్యంతరం లేక కార్మికులు జిల్లా కలెక్టరేట్ వద్ద ధర్నా కార్యక్రమం చేపట్టాక, జిల్లా గ్రామ పంచాయతీ అధికారి దిగివచ్చి మా సమస్య పట్ల రాష్ట్ర కమిషనర్ కి తెలియజేస్తామని చెప్పడం జరిగిందన్నారు . పాత జీతాలు ఇవ్వాలని 51వ జీవో అమలు చేయకుండా గతంలో మాదిరిగానే కేటగిర్లవారీగా కార్మికులకు జీతాలు చెల్లించాలని వారు కోరారు. ధరలు పెరుగుతున్న నేపథ్యంలో జీతాలు సరిగా రాక ఉన్న జీతాలు సరిపోక సతమతమవుతున్న ఈ రోజుల్లో గతంలో ఇచ్చిన జీతాలు తగ్గించి ఇవ్వడం మంచిది కాదని కార్మికులు వారి కుటుంబాలు పోషణ చేయలేని స్థితి ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. ఆరు గ్రామపంచాయతీల కార్మికుల సమస్యలు పరిష్కరించాలని పాత జీతం ఇవ్వాలని హైదరాబాదులోని పంచాయతీ రాజ్ రాష్ట్ర కమిషనర్ కార్యాలయంలో డిప్యూటీ కమిషనర్ రామారావు కి వినతి పత్రం ఇవ్వడం జరిగిందని తెలిపారు.

### డిప్యూటీ కమిషనర్ స్పందన

జిల్లా పంచాయితీ అధికారి తో మాట్లాడి త్వరలోనే కార్మికులకు న్యాయం చేస్తామని డిప్యూటీ కమిషనర్ రామారావు సీఐటీయూ ప్రతినిధి బృందం కి చెప్పారు. ఈ కార్యక్రమంలో కార్మికులు సతీష్, అశోక్, నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

# వైరా బస్టాండును పరిశీలించిన ఎమ్మెల్యే రాందాస్ నాయక్



**వైరాసూర్యమేజర్ న్యూస్::-**
ఖమ్మం జిల్లా నియోజకవర్గ కేంద్రమైన వైరాలో బస్టాండ్ ను ఎమ్మెల్యే రాందాస్ నాయక్ పరిశీలించారు. వైరా బస్టాండ్ రాష్ట్రీయ రహదారి పక్కనే ఉండటంతో బస్టాండ్కు నాలుగు వైపులా దారులు ఉన్నాయి. ఆర్టీసీ అధికారులు తూర్పు రెండు గేట్లు మూసివేయడంతో ప్రజల తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, బస్సులో వాహనాలు తిరగటానికి తీవ్ర సౌకర్యంగా ఉందని, స్థానికులు అఖిలపక్షం ఆధ్వర్యంలో బస్టాండ్ లో ధర్నాలు చేశారు. అయినప్పటికీ దారులు తీయకపోవడంతో స్వయంగా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ బుధవారం బస్టాండ్ ని పరిశీలించి ఆర్టీసీ ఆర్ఎం తో మాట్లాడి మూసివేసిన దారులు తీసివేయాలని, ప్రజలకు ప్రయాణికులకు వాహనదారులకు బస్టాండు సౌకర్యంగా ఉండాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు బొర్రా రాజశేఖర్, కట్లరంగారావు, శీలం వెంకట నర్సిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# భద్రయ్య కుటుంబ సభ్యులను పరామర్శించిన మంత్రి

### -భద్రయ్య దంపతుల చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులర్పించిన మంత్రి తమ్మల



**కల్లూరు సూర్య టౌన్ న్యూస్ ఫిబ్రవరి 12 :**
మండల పరిధి లింగాల గ్రామానికి చెందిన ప్రముఖ సి పి యం పార్టీ నాయకులు మట్టూరు భద్రయ్య తన సతీమణి ఒక్క రోజు వ్యవది లోనే అనారోగ్యంతో మృతి చెందిన విషయం పాఠకులకు విదితమే అందులో భాగంగా తెలంగాణా రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు లింగాల గ్రామానికి వచ్చి వారి చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.అనంతరం మంత్రి మాట్లాడుతూ భద్రయ్య సి పి యం పార్టీ కి ఎనలేని కృషి చేశారని పార్టీలో మంచి నాయకుణ్ణి కోల్పోయామని అన్నారు అటు పిమ్మట భద్రయ్య కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# పూర్ణచందర్రావు సేవలు మరవలేనివి

**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**



సామాజిక సేవలలో పాలడుగు పూర్ణచందర్రావు సేవలు మరవ లేనివి అని రాష్ట్ర రెవిన్యూ,గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి క్యాంపు కార్యాలయం ఇంచార్జీ తుంబూరు దయాకర్రెడ్డి పేర్కొన్నారు.మండల కేంద్రం కు చెందిన పాలడుగు పూర్ణచందర్రావు దశ,దిన కార్యక్రమం సందర్భంగా బుధవారం ఆయన కుటుంబాన్ని పరామర్శించారు.ఆయన చిత్ర పటం కు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఆయన చేసిన సేవలను కొనియా డారు.ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ వెన్నపూసల సీతారాములు, రామచంద్రాపురం సోసైటీ చైర్మన్ గూడవల్లి రాంబ్రహ్మం,కాంగ్రెస్ నాయకులు నెల్లూరి భద్రయ్య,వంగవీటి నాగేశ్వరరావు, వేగినాటి లక్ష్మీనర్సయ్య,కొత్తా సత్యనారాయణ,వాకా శ్రీనాథ్,ఉండమోదుగుల శ్రీనివాసరావు,కడియాల నరేష్,గుడిబోయిన వెంకటేశ్వర్లు,గండు సైదులు తదితరులు పాల్గొన్నారు.

# వరి రైతులు యాజమాన్య పద్ధతులు పాటించాలి

### -కృషి విజ్ఞానకేంద్రం శాస్త్రవేత్త డాక్టర్ కే రవికుమార్





**కూసుమంచి సూర్య మేజర్ న్యూస్...**
సాగుచేసే రైతులు యాజమాన్యపద్ధతులు పాటించాలని వైరా కృషి విజ్ఞానకేంద్రం శాస్త్రవేత్త డాక్టర్ కే రవికుమార్ రైతులకు సూచించారు. బుధవారం మండల పరిధిలోని గోపాలరావుపేట గ్రామంలో ఆయన మండల వ్యవసాయ అధికారిణి రామడుగు వాణితో కలిసి వరిపొలాలను పరిశీలించి, రైతులకు అవగాహన కల్పించారు. వరి సాగువిషయంలో ప్రస్తుతం రైతులు నేరుగా విత్తే పద్ధతి ఎంచుకోవాలని కోరారు. తద్వారా ఖర్చులు మిగులుతాయని, కూలీల కొరత అధిగమించవచ్చని తెలిపారు. వరి మన రాష్ట్రంలో ప్రధాన ఆహార పంట అని పండించాలంటే చాలా శ్రమతో కూడుకున్న పని అని తెలియపరిచారు. సకాలంలో వర్షాలు కురవక, రైతులు నానా అవస్థలు పడి వరినారు పెంచుతున్నారని, అది కాస్త యాతకొచ్చే సమయానికి నీరు లేక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ఇటీవల కాలంలో రుతుపవనాలు ఆలస్యంగా రావడం చేత వర్షాలు సకాలంలో కురవక,నీటి లభ్యత లేక నారు ముదిరిపోవడం నాట్లు ఆలస్యం అవుతున్నాయి. దీంతోపాటుగా తరువాత రబీ పంట సాగు కూడా ఆలస్యం అవుతుంది. దీంతో దిగుబడులు తగ్గిపోతున్నాయి. దీనికి తోడు కూలీల కొరత ఒకవేళ కూలీలు లభించినప్పటికీ చిన్న సన్నకారు రైతులు భరించలేని కూలీల రేట్లు, వీటన్నింటి వలన పెట్టుబడులు గణనీయంగా పెరిగి రైతులు పాలిట పెన్ను సమస్యగా మారాయి ఈ నేపథ్యంలో వరని నాట్లు వేసి పండించే సాంప్రదాయ పద్ధతి కన్నా నేరుగా వ్యక్తి సాగు చేయడం వలన వంటకాలన్నీ కోల్పోకుండా సకాలంలో వరి పంటను సాగు చేసుకుని తదనంతరం వేసే రెండవ పంట నుండి కూడా మంచిది సాధించవచ్చు. దీంతోపాటుగా సాగు ఖర్చులు తగ్గించుకొని అధిక నికర ఆదాయాన్ని గడించవచ్చు అని వివరించారు. ప్రస్తుతం వరి పిలకవేసే దశలో ఉంది. ఈ దశలో ఉన్న వరిలో కొన్ని చీడపీడలు ఆశిస్తున్నట్లు గమనించడం జరిగింది. ఆకు ముడతఆకు ముడత గమనించినట్లయితేతొలి దశలో ఎసిఫేట్ 75 ఎస్.పి. 1.5 గ్రా లేదా కార్టాప్ హైడ్రోక్లోరైడ్ 50ఎస్.పి 2గ్రా లేదా క్లోరాంట్రానిలిప్రోల్ 18.5 ఎస్.సి 0.3 మి.లీ. లేదా ఫ్లూబెండమైడ్ 20 డబ్ల్యు.జి 0.25గ్రా. లేదా ఫ్లూబెండమైడ్ 480 ఎస్. సి 0.1 మి.లి, లీటరు నీటికి కలిపి మందులను మారుస్తూ పిచికారి చేసుకోవాలి.కాండం తొలిచే పురుగుతక్కువ రాత్రి ఉష్ణోగ్రతలు ఉండి, సూర్యరశ్మి రోజుకు 7 గంటల కంటే ఎక్కువ వుండడం వలన కాండం తొలిచే పురుగు ఆశించడానికి అనుకూలం. ముఖ్యంగా యాసంగి వరి పైరులో ఎక్కువగా ఆశిస్తుంది.ఎకరాకు కార్టాప్ హైడ్రోక్లోరైడ్ 4జి గుళికలు 8 కిలోలు లేదా క్లోరాంట్రానిలిప్రోల్ 0.4జి గుళికలు 4 కిలోలు లేదా కార్టాప్ హైడ్రోక్లోరైడ్ 50 ఎస్.పి 2గ్రా. లేదా క్లోరాంట్రానిలిప్రోల్ 18.5 యస్.సి 0.3 మి.లీ. లీటరు నీటికి చొప్పున కలిపి పిచికారి చేయాలి.సుడి దోమపగటి ఉష్ణోగ్రతలు 25-30 మరియు రాత్రి ఉష్ణోగ్రతలు 21-20లీ సెల్సియస్ మధ్య ఉన్నప్పుడువరి పండించే అన్ని ప్రాంతాల్లో రెండు రకాల దోమలు (గోధుమ రంగు దోమ, తెల్లవీపు దోమ) ఆశిస్తాయి. పిల్ల మరియు పెద్ద దోమలు నీటి పైభాగంలో దుబ్బుల మొదళ్ళ దగ్గర వుండి రసం పీల్చుటం వలన పైరు లేత పసుపు వర్ణానికి మారుతుంది. ఉధృతి ఎక్కువగా ఉన్నప్పుడు పొలంలో నీటిని గమనిస్తే తెట్టులాగా తేలియాడుతూ కనబడుతుంది. పైరు సుదులు సుదులుగా వలయాకారంలో ఎండిపోతూ ఉంటుంది. దీనినే హాపర్ బర్న్ అంటారు. ఉధృతి ఎక్కువైతే పొలం ఎండిపోయి పడిపోవటం, తాలు గింజలు ఏర్పడడం లేదా నూర్చినప్పుడు నూక అవ్వటం జరుగుతుంది. సుడిదోమ వల్ల "గ్రాసీ స్టంట్" అనే వైరస్ తెగులు వ్యాప్తి చెందుతుంది.ఉధృతి ఎక్కువగా ఉంటే డైనోటెఫ్యూరాన్ 20 యస్.జి 0.4 గ్రా. లేదా బ్యూప్రొఫెజిన్ 1.6 మి.లీ. లేదా పైమెట్రోజైన్ 50 డబ్ల్యు.జి 0.6 గ్రా. లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.అగ్గి తెగులు రాత్రి ఉష్ణోగ్రతలు 20లీ సెల్సియస్ కన్న తగ్గినపుడు, పగటి ఉష్ణోగ్రతలు 25-30లీ సెల్సియస్ ఉన్నప్పుడు, వారం రోజుల పాటు మంచుకురవడం ఉండటం అగ్గితెగులు వ్యాప్తి చెందటానికి చాలా దోహదం చేస్తాయి. పైరుపై తెగులు లక్షణాలు గమనించిన వెంటనే ట్రైసైక్లోజోల్ 0.6 గ్రా. లేదా ఐసోప్రోథయోలేన్ 1.5 మి.లీ లేదా కాసుగామైసిన్ 2.5 మి.లీ/లీటరు నీటికి చొప్పున కలుపుకొని తెగులు ఉధృతిని మరియు నెలకొన్న వాతావరణ పరిస్థితులను బట్టి 10-15 రోజుల వ్యవధిలో రెండుసార్లు పిచికారి చేసుకోవాలి.

# మండలో ఘనంగా ఎస్టీసెల్ నేత భద్రు జన్మదిన వేడుక..

**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**
సింగరేణి(కారేపల్లి ఫిబ్రవరి 12)మండల కాంగ్రెస్ ఎస్టీ సెల్ జిల్లా నాయకులు,రేషన్ డీలర్స్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు దారావత్ భద్రునాయక్ జన్మదిన వేడుక బుధవారం వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్నాయక్ క్యాంపు కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు.ఎమ్మెల్యే మాలోత్ రాందాస్నాయక్ సమక్షంలో కేక్ కట్ చేసి భద్రునాయక్కు శుభాకాంక్షలు తెలిపారు. పేదల సమస్యలపై నిరంతరం అధికారుల దృష్టికి తీసుకవస్తూ పరిష్కారం చూపటంలో భద్రునాయక్ నేర్పరి అని కొనియాడారు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులుగా పార్టీ అభివృద్ధికి విశేష కృషి చేస్తున్నారన్నారు. ఈకార్యక్రమంలో ఎమ్మెల్యే తనయుడు విఘ్నేష్, ఆర్టీఐ మాజీ చైర్మన్ గుగులోతు శంకర్నాయక్, సోసైటీ డైరక్టర్ బానోత్ హీరాలాల్, కాంగ్రెస్ నాయకులు బానోత్ రాంమ్మూర్తి, గుగులోత్ భీముడు,గుగులోత్ హర్షానాయక్, అజ్మీర ఈర్యానాయక్, గుగులోత మంగీలాల్, వాంకుడోత్ గాంధీ, భద్రునాయక్, సక్రు, మాలోత్ బావుసింగ్, తదితరులు పాల్గొన్నారు.



# శ్రీశ్రీశ్రీ రేణక ఎల్లమ్మ దేవస్థానం నందు సమ్మక్క- సారక్క మినీ జాతర మహోత్సవం

**ఖమ్మం (సూర్య బ్యూరో):**
ఖమ్మం కాలవడు మున్నేరు ప్రాంతం లో గల శ్రీశ్రీశ్రీ రేణక ఎల్లమ్మ దేవస్థానం లో పూజారి ఉప్పి స్వామి చౌదరి ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా సమ్మక్క-సారక్క మినీ జాతర మహోత్సవం కార్యక్రమాన్ని మాగ శుద్ధి పౌర్ణమి బుధవారం నాడు ఘనంగా నిర్వహించారు . ఉదయం గద్దె శుద్ధి కార్యక్రమం , అమ్మ వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి సాయంత్రం సమ్మక్క సారలమ్మ వారిని శివశక్తుల నృత్యాలతో , డివిజన్ ప్రజల ఆటపాటలతో , డిజె సౌండ్ , మేళతాలతో , అమ్మవారి పసుపు కుంకుమల తో అమ్మవారి ఆరు రాండవాలు అనగా కుండలు లను డివిజన్ అంత ఉరేగించుకుంటూ వచ్చి సమ్మక్క సారక్క అమ్మ వార్లను గద్దమీద ప్రతిష్టించారు . మేడారంలో ఏ విధంగా జరుగుతుందో అదే విధంగా ఈడ కూడా అంగరంగ వైభవంగా మినీ జాతర జరుగుతుందని భక్తులు తమ మొక్కులను తీర్చుకోవడానికి చుట్టుపక్కల గ్రామాల నుండి ప్రజలు అధిక సంఖ్యలో తరలి వస్తారని తెలిపారు .









# మాలల అణిచివేతకు మనువాదుల కుట్ర-లింగాల రవికుమార్

**ఖమ్మం టౌన్ సూర్య మేజర్ న్యూస్**



ఫిబ్రవరి 12 ఖమ్మం నగరం తెలంగాణ శాసనసభలో ఇటీవల జరిగిన అసంబద్ధమైన ఎస్సీ వర్గీకరణను ఏకపక్షంగా ఆమోదించడం అత్యంత బాధాకరం మాల మాల ఉపకులాలకు 5% ఇవ్వడం మాలల అభివృద్ధిని అడ్డుకోవడమే అసెంబ్లీలో మాల ప్రజాప్రతినిధులు మాలలపై జరుగు తున్న అసత్య ప్రచారాన్ని వివరిస్తూ అసెంబ్లీలో మాట్లాడే అవకాశాలను ఉపయోగించుకోకపోవడం విచారకరం. వివిధ రాజకీయ పార్టీలు వివిధ కులాలు మాలలు అభివృద్ధి చెందారని మాదిగలు అభివృద్ధి చెందకపోవడానికి మాలలే కారణమని అసత్యాలు ప్రచారం చేస్తుంటే వాస్తవ పరిస్థితులను అసెంబ్లీ వేదికగా సమగ్రంగా వివరించి వాకౌట్ చేస్తే పెద్ద ఎత్తున అన్ని వర్గాలలో చర్చ జరిగి మన పై జరుగుతున్న అపవాదును తొలగించుకునే అవకాశం ఉండేది. మాలల సింహగర్జన ద్వారా స్వచ్ఛందంగా తరలివచ్చిన మాలలు సభ విజయవంతానికి కృషి చేసిన ఎమ్మెల్యే వివేక్, నాగరాజు లు మాల సామాజిక వర్గానికి సంబంధించిన వివిధ సంఘాల గ్రామ మండల జిల్లా రాష్ట్ర నాయకులు మాలల ఆత్మగౌరవ పతాకాన్ని ఎగరవేశారు. నేను సైతం నా వంతుగా ఎంతో కృషి చేశాను కానీ వర్గీకరణ జరిగిన తీరు అసెంబ్లీలో జరిగిన పరిణామాలు మాలల యొక్క ఆత్మస్థైర్యాన్ని దెబ్బతీశాయి. గతంలో చంద్రబాబు చేసిన వర్గీకరణ కంటే నేడు జరిగిన వర్గీకరణ మాలలను మరింత అణచివేసే కుట్రగా భావించవచ్చు మాలలు ప్రజాస్వామ్యయుతంగా రాజ్యాంగబద్ధంగా అన్ని కులాలు అభివృద్ధి చెందాలని కోరుకున్నారు. కానీ మందా కృష్ణ మాదిగ మాలల పట్ల తీవ్రమైన వ్యతిరేకభావనతో కుట్ర పూరితంగా బిజెపి మనువాద మతోన్మాదుల సహకారంతో విషం కక్కుతూ అసత్యాలను ప్రచారం చేస్తున్నాడు. దళిత కులాల మధ్య ఐక్యతను దెబ్బతీస్తూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ స్ఫూర్తితో సామాజిక న్యాయాన్ని రాజ్యాధికారాన్ని సాధించకుండా అడ్డుకుంటున్నాడు వివిధ రాజకీయ పార్టీలలో ఉన్న మాల ప్రజా ప్రతినిధులు రాజ్యాంగబద్ధంగా మాలల హక్కులు కాపాడే దానికోసం మాలలకు జరుగుతున్న అన్యాయాన్ని ఎదిరించేందుకు ముందుకు వచ్చి మాల సంఘాల నేతలను ప్రజాస్వామ్య వాదులను కలుపుకుని ఉమ్మడి కార్యాచరణతో ముందుకు వెళ్లాలని విజ్ఞప్తి చేస్తున్నాను షెడ్యూల్డ్ కులాలలోని ప్రతి కులం ప్రతి కుటుంబం అభివృద్ధి చెందేందుకు కృషి చేయాల్సిన బాధ్యత కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలపై ఉన్నది అదేవిధంగా భారతీయ కుల వ్యవస్థలో సామాజికంగా ఆర్థికంగా రాజకీయంగా అణచి వేయబడిన ప్రతి కులాన్ని అభివృద్ధి చేయాల్సిన బాధ్యత కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల దేనని స్పష్టం చేస్తున్నాను ప్రభుత్వాలు న్యాయబద్ధంగా వ్యవహరించకపోతే ప్రజల ఆగ్రహానికి గురికాక తప్పదు

# అధికారపార్టీకి వత్తాసు పలుకుతున్న అధికారులు..

## -బీజేపీ జిల్లా నాయకులు గుండా ఉపేందర్ రెడ్డి

**కూసుమంచి సూర్య మేజర్ న్యూస్....**

పాలేరు నియోజ కవర్గం కూసుమంచి గ్రామం నందు పేదలకు జరుగు తున్న అన్యాయాలపై ఖమ్మం జిల్లా బిజెపి నాయకులు గుండా ఉపేందర్ రెడ్డి విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన గత సంవత్సరం నుంచి పేద ప్రజలను అరు గ్యారంటీల పేరుతో నిత్యము మోసం చేస్తుందని దుయ్యబట్టారు. సంవత్సరం పొడవునా కాలయాపన చేసిన కాంగ్రెస్ పార్టీ స్థానిక సంస్థల ఎన్నికల సమయంలో మరోసారి ఓట్లు దండుకొనేందుకు అందరికీ ఇళ్ళు పేరుతో పేద ప్రజలకు గూడు లేకుండా చేస్తుందని, గత నెల 20 వ తేదిన గ్రామ సభ లో పేద ప్రజల కు న్యాయం కోసం బీజేపీ నాయకులు పోరాటం చేస్తే, అధికారులు పేదల అందరికీ తప్పకుండా న్యాయం చేస్తాము అని హామీ ఇచ్చి, మళ్ళీ స్థానిక అధికార పార్టీ నాయకుల ఒత్తిడికి అధికారులు లోనయి పేద ప్రజలను మరొక్కసారి మోసం చేస్తున్నారు.

ఎక్కడికి అక్కడ ప్రశ్నించే గొంతులను నొక్కుతూ... అనర్హతలకు పెద్దపీట వేసేందుకు అధికారులు స్థానిక నాయకులకే వత్తాసు పలకడం ఏంటని ప్రశ్నించారు. స్వయాన మా బిజెపి పార్టీ తరఫున స్థానిక ఎంపిడిఓ కి వినతి పత్రాన్ని అందచేసినపటికి ఎటువంటి చర్యలు తీసుకోకపోగా, స్పెషల్ ఆఫీసర్ అఖిల పక్ష సమావేశంలో కూడ అందరికీ న్యాయం చేస్తాము అని చెప్పిన మాటలు నీటి మీద రాసిన గీతల వలె మిగిలాయి. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారులతో, ఇందిరమ్మ కమిటీల తో తప్పుల తడక లిస్ట్ తయారు చేసి పేదలకు అన్యాయం చేస్తుందని ఆయన ఆరోపించారు. దీనికి తోడు స్థానిక నాయకుల ఒత్తిడి తో తప్పుల తడకగా, లిస్టు తయారుచేసి లిస్ట్ వన్ లో ఉండవలసిన నిరుపేద కుటుంబాలను లిస్ట్ 3 లో చేర్చారని ధ్వజమెత్తారు. కావున కూసుమంచి మండలంలో పేదలకు జరుగుతున్న అన్యాయాలపై తక్షణమే భాధ్యత వహించి సర్వే చేసిన అధికారుల పైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ని కలవనున్నట్లు తెలిపారు. అదేవిధముగా ఇప్పుడు తయారు చేసిన లిస్టు ను రద్దు చేసి, మరొక్కసారి పకడ్బందీగా స్థానిక నాయకులు ప్రమేయము లేకుండా ప్రభుత్వ నిబంధనల ప్రకారం సర్వే చేసి నిరుపేద కుటుంబాలకు ఇళ్లు మంజూరు చేయాలని అయన డిమాండ్ చేశారు.

# "బట్టబయలైన బండి బోరు ప్రచారం"






**ఖమ్మం రూరల్, సూర్య మేజర్ న్యూస్**

ఖమ్మం రూరల్ మండలంలోని ఆరేంపుల గ్రామంలో బోరు ఏర్పాటు ప్రచారం తీవ్ర చర్చి నియాంశంగా మారింది. సామాజిక మాధ్యమాల వేదికగా వెలుగులోకి వచ్చిన ఈ ఘటనతో అసలు వాస్తవాలు బట్టబయలయ్యాయి. వివరాల్లోకి వెళితే గ్రామ ప్రజల మంచినీటి అవసరాల కోసం గత 30 సంవత్సరాల క్రితం గొల్లగూడెంలోని ఎన్ఎస్పి కెనాల్ వద్ద అప్పటి పంచాయతీ ఆధ్వర్యంలో బోరును ఏర్పాటు చేశారు. అక్కడి నుంచి పైపుల ద్వారా గ్రామంలోని వాటర్ ట్యాంకు నీటిని ఎక్కించి అక్కడి పంపుల ద్వారా ప్రజలకు నీటి సరఫరా అందించేవారు. కాగా అది గత కొంతకాలంగా మరమ్మత్తులకు గురై ప్రజలు మంచినీరు అందక తీవ్ర ఇబ్బందులు పడ్డారు. ఈ క్రమంలో పంచాయితీ జనరల్ ఫండ్ ద్వారా రూ. 99 వేలను నూతన మోటర్ ఏర్పాటు చేసేందుకు ఓ మాజీ ప్రజాప్రతినిధికి తీర్మానం చేశారు. కానీ దానిని ఆ ప్రజా ప్రతినిధి తన సొంత డబ్బులు వెచ్చించి ఏర్పాటు చేసినట్టుగా పెద్ద ఎత్తున ప్రచారం చేసుకున్నాడు. ఆయన అనుయామలు సైతం ఇదే నిజం అన్నట్టుగా వాట్సప్ గ్రూపుల్లో ఫార్వర్డ్ చేశారు. దీనిపై ఆగ్రహించిన ప్రతిపక్ష పార్టీల నేతలు, సోషల్ మీడియా వేదికగా ఖండించారు. ప్రజల సొమ్ముతో ఏర్పాటు చేస్తే తమ సొంత నిధులు అని ఎలా ప్రచారం చేసుకుంటారంటూ ప్రశ్నించారు. ఈ విషయంపై ఉన్నత స్థాయి అధికారులను కలిసి ఫిర్యాదు చేసే యోచనలో ఉన్నట్లు తెలిసింది. ఏది ఏమైనాపటికి జరిగిన ఘటనపై ప్రజలు నవ్వుకుంటున్నారు.

# నేడు ఎక్స్ రోడ్లో ఎక్సైజ్ కార్యాలయంలో వాహనాల వేలం

**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**

సింగరేణి(కారేపల్లి ఫిబ్రవరి 12)అక్రమ మద్యం తరలిస్తూ ఎక్సైజ్ తనిఖీలలో పట్టుబడిన వాహనాల వేలం పాటను గురువారం నిర్వహిస్తున్నట్లు సింగరేణి ఎక్సైజ్ సీఐ ప్రశాంతి, ఎస్సై వసంతలక్ష్మిలు తెలిపారు. కారేపల్లి ఎక్స్ రోడ్ లో ఉన్న ఎక్సైజ్ కార్యాలయంలో రెండు మోటర్ సైకిళ్ళను వేలం పాటను కారేపల్లి క్రాస్ రోడ్లోని సింగరేణి ఎక్సైజ్ కార్యాలయం గురువారం 12 గంటలకు నిర్వహిస్తున్నట్లు అసక్తి గలవారు పాటలో పాల్గనవచ్చున్నారు.

# భద్రయ్య కుటుంబ సభ్యులను పరామర్శించిన మంత్రి

## -భద్రయ్య దంపతుల చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులర్పించిన మంత్రి తమ్మల





**కల్లూరు సూర్య టౌన్ న్యూస్ ఫిబ్రవరి 12 :**

మండల పరిధి లింగాల గ్రామానికి చెందిన ప్రముఖ సి పి యం పార్టీ నాయ కులు మట్టూరు భద్రయ్య తన సతీమణి ఒక్క రోజు వ్యవది లోనే అనారోగ్యంతో మృతి చెందిన విషయం పాఠకులకు విదితమే అందులో భాగంగా తెలంగాణా రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు లింగాల గ్రామానికి వచ్చి వారి చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.అనంతరం మంత్రి మాట్లాడుతూ భద్రయ్య సి పి యం పార్టీ కి ఎనలేని కృషి చేశారని పార్టీలో మంచి నాయకుణ్ణి కోల్పోయామని అన్నారు అటు పిమ్మట భద్రయ్య కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు ఈ కార్యక్రమంలో ప్రముఖ పారిశ్రామిక వేత్త యర్రబోయిన పల్లి గ్రామ ప్రజా సేవకులు పోట్రు ప్రవీణ్ మండల టి డీ పీ నాయకులు కార్యకర్తలు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రభుత్వ స్థలాల గుర్తింపు సర్వే పై ఆరా...!

## -పాలేరు నియోజకవర్గ స్పెషల్ ఆఫీసర్ రమేష్



**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**

ప్రభుత్వ స్థలాలను గుర్తిం చాలని పాలేరు నియోజ కవర్గ స్పెషల్ ఆఫీసర్ ,స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ ఎల్.రమేష్ రెవిన్యూ అధికారులను ఆదేశించారు.స్థానిక తహశీల్దార్ కార్యాలయం ను బుధవారం సందర్శించారు.ప్రభుత్వ భూములకు సంబంధించిన రికార్డులను పరిశీలించారు. ప్రభుత్వ భూములు ఎక్కడైనా ఆక్రమణ కు గురైయ్యాయా అని ఆరా తీశారు.గ్రామాల వారీగా ప్రభుత్వ భూముల జాబితాను సిద్ధం చేయాలని ఆదేశించారు.

ప్రభుత్వ భూములలో ప్రస్తుతం ఉన్న స్థితి ని క్షేత్ర స్థాయికి వెళ్లి పరిశీలించాలని అన్నారు. రెవిన్యూ అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ జె.మానిక్ రావ్, డిప్యూటీ తహశీల్దార్ ఇమ్రాన్,మండల రెవిన్యూ ఇన్స్పెక్టర్లు ఆలస్యం మధుసూధన్రావు,బీ.రవి తదితరులు పాల్గొన్నారు.

# వచ్చే ఏడాది నుంచి అంతర్గత మార్కులు నిల్

**-పదో తరగతి అంతర్గత మార్కుల పరిశీలన.**

**- ఐదు బృందాలుగా ఏర్పడి రికార్డుల తనిఖీ.**

**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:**

పదవ తరగతి విద్యార్థులకు మార్చి 21 నుంచి ఏప్రిల్ రెండవ తేదీ వరకు పబ్లిక్ పరీక్షలు జరగనున్నాయి.ఈ పరీక్షలకు సంబంధించి ప్రతి సబ్జెక్టుకు మొత్తం 100 మార్కులకు గాను 80మార్కులకు రాత పరీక్ష ఉంటుంది. ఆయా సబ్జెక్టులకు సంబంధించిన నోట్స్ ,ఇతర రికార్డులు ఆధారంగా మిగిలిన 20 మార్కులు (ఇంటర్నల్ మార్క్స్) కేటాయిస్తారు. ఈ అవకాశం ఈ ఒక్క సంవత్సరానికి మాత్రమే పరిమితం. సత్తుపల్లి మండలంలో బుధవారం అంతర్గత మార్కుల కేటాయింపుకు సంబంధించిన రికార్డుల పరిశీలనకు గాను సత్తుపల్లి మండల విద్యాధికారి రాజేశ్వరరావు ఆధ్వర్యంలో మండలంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలకు సంబంధించిన 5గురు ప్రధాన ఉపాధ్యాయులను అంతర్గత మార్కుల పరిశీలన బృంద బాధ్యతలు చేపట్టారు. వీరు తెలుగు ,హిందీ, ఇంగ్లీష్,



ఆంగ్లము ,గణితము, సోషల్‌సబ్జెక్టులకు సంబంధించిన ప్రభుత్వ ఉన్నత పాఠశాలల ఉపాధ్యాయులతో కలసిరికార్డుల పరిశీలన చేపట్టారు .గంగారం, కిష్టారం, తుంబూరు, రేజర్ల,ఎన్టీఆర్ నగర్, కాకర్లపల్లి, అయ్యావారిగూడెం, సత్తుపల్లి, సదాశివుని పాలెం ప్రభుత్వ ఉన్నత పాఠశాలల హెడ్మాస్టర్ల ఆధ్వర్యంలో ఇంటర్నల్ మార్కుల పరిశీలన జరిగింది. వచ్చే విద్యా సంవత్సరం నుంచి 10వ తరగతి విద్యార్థులకు అంతర్గత మార్కులు(20) ఉండవు. మొత్తం 100 మార్కులకు రాత పరీక్ష ఉంటుంది.

# ఉపాధ్యాయులు సాంకేతిక పరిజ్ఞానం వినియోగించాలి

**-మండల విద్యాశాఖ అధికారి దామాల పుల్లయ్య**

**బోనకల్, సూర్య (మేజర్ న్యూస్):**

ప్రతి ఉపాధ్యాయుడు విద్యా బోధనలో సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించితే విద్యార్థులు పోటీ ప్రపంచానికి ధీటుగా ఎదుగుతారని మండల విద్యాశాఖ అధికారి దామల పుల్లయ్య అన్నారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం ద్వారా విద్యా బోధనపై ఉపాధ్యాయులకు రెండు రోజుల పాటు శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేశారు. బుధవారం మండల పరిధిలోని బోనకల్లు, జానకి పురం, కలకోట ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులకు ఇంట్రాక్టివ్ పానెల్ బోర్డు సాంకేతిక శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సాంకేతికత ఉపాధ్యాయులను బలోపేతం చేస్తుందన్నారు. ఉన్నత పాఠశాలలో ప్రవేశపెట్టిన ఇంట్రాక్టివ్ ఫ్లాట్ ప్యానెల్ బోర్డులు ఎలా వినియోగించుకోవాలో, చాట్ పీస్ వాడకుండా ఎలా బోధించాలో, సబ్జెక్ట్ కి సంబంధించిన ఆడియో, వీడియో ఇమేజన్లు ఎలా వాడాలో సమగ్రంగా వివరించారు. లర్నింగ్



మేనేజ్మెంట్ సిస్టం ద్వారా ఓపెన్ ఎడ్యుకేషనల్ రిసోర్స్ లను ఉపయోగించి విద్యార్థులకు ఆసక్తికరంగా ఎలా బోధించాలో శిక్షణలో తెలిపారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం ద్వారా నాణ్యమైన, సమగ్రమైన విద్యను అందించాలన్నారు. పదిలో నూటికి నూరు శాతం ఫలితాలు సాధించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాల ప్రధానోపాధ్యా యులు, ఐ ఎఫ్ పి ట్రైనింగ్ ఆర్పీలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# బిజెపి టీచర్స్ ఎమ్మెల్సీ అభ్యర్థి పులి సర్వోత్తమ రెడ్డి గెలుపుకు కృషి చేయాలి

**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):**

భారతీయ జనతా పార్టీ ఖమ్మం జిల్లా అధ్యక్షులు గల్లా సత్యనారాయణ ఆధ్వర్యంలో ఖమ్మం మమతా రోడ్ పసుమర్తి ఫంక్షన్ హాల్ లో టీచర్స్ ఎమ్మెల్సీ అభ్యర్థి పులి సర్వోత్తమ్ రెడ్డి ఎన్నికల కార్యశాలను నిర్వహించడం జరిగింది. ఈ సభలో కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు కొండపల్లి శ్రీధర్ రెడ్డి టీచర్స్ ఎమ్మెల్సీ కోకన్వీనర్ శ్రీమతి శ్రీలత రెడ్డి మాజీ ఎమ్మెల్యే బేటి సుభాష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సభలో తపస్ మద్దతుతో పోటీ చేస్తున్న భారతీయ జనతా పార్టీ అభ్యర్థి పులి సర్వోత్తమ్ రెడ్డి ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చినారు టిఆర్ఎస్ ప్రభుత్వం పెండింగ్ బకాయిలుగా ఉంచిన మూడు డిఏలను ఇంతవరకు కాంగ్రెస్ ప్రభుత్వం మంజూరు చేయలేదనీ వాటిని మంజూరు సేవించేందుకు కృషి చేస్తానని అలాగే ఉపాధ్యాయ లోకమంతా ఎంతో కాలంగా ఎదురుచూస్తున్న ఏకీకృత సర్వీసు రూల్స్ తీసుకురావడానికి కృషి చేస్తానని జీవో 317 బాధితులను తమ స్థానిక జిల్లాలకు పంపేందుకు కృషి చేస్తానని మహిళా ఉపాధ్యాయులకు చైల్డ్ కేర్ లీవ్ రెండు సంవత్సరాలుగా మరో ఏడు స్పెషల్ లీవ్ల మంజూరు కి ప్రయత్నిస్తానని తెలిపారు. సాంకేతిక విద్యను అభ్యసిస్తున్న ఐటిఐ పాలిటెక్నిక్ ప్రభుత్వ కళాశాలలో విద్యార్థులకు మధ్యాహ్న భోజనం మంజూరు చేయించేందుకు కృషి చేస్తానని రాష్ట్రంలో నిర్వహించబడుతున్న గిరిజన సాంఘిక సంక్షేమ మైనారిటీ ఆశ్రమ పాఠశాలలకు నూతన పోస్టుల మంజూరి సమస్యల పరిష్కారం గురుకుల పాఠశాలలో ఉపాధ్యాయ అధ్యాపకులను బోధనకు పరిమితం చేసి హాస్టళ్లకు వార్డెన్లను సూపర్వైజర్ లను నియమించేలా ప్రయత్నం చేస్తానని పేర్కొన్నారు.ఈ సమావేశంలో రాష్ట్ర నాయకులు గంటేల విద్యాసాగర్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఏడవ డివిజన్ కార్పొరేటర్ దొంగల సత్యనారాయణ, జిల్లా ప్రధాన కార్యదర్శి శ్యామ్ రాథోడ్, నున్న రవికుమార్, ఖమ్మం అసెంబ్లీ కన్వీనర్ అల్లిక అంజయ్య, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు డాక్టర్ సిలం పాపారావు, కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు చావా





కిరణ్, జిల్లా ఉపాధ్యక్షులు మందా సరస్వతి, వేల్పుల సుధాకర్, బోయినపల్లి చంద్రశేఖర్, ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షులు వీరుగౌడ్, యువ మోర్చా జిల్లా అధ్యక్షులు అనంత ఉపేందర్ గౌడ్, గిరిజన మోర్చా జిల్లా అధ్యక్షులు రవి రాథోడ్, ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షులు కోటమర్తి సుదర్శన్, జిల్లా నాయకులు పిల్లలమర్రి వెంకట్, గిరిజన మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి దొడ్డ రుణ, టీచర్స్ ఎమ్మెల్సీ ఖమ్మం అసెంబ్లీ కన్వీనర్ ఖమ్మం జిల్లా బిజెపి ఎడ్యుకేషనల్ సెల్ కన్వీనర్ చంటి కోటేశ్వరరావు ఖమ్మం మూడవ పట్టణ టీచర్ ఎమ్మెల్సీ కన్వీనర్ కుంకుమళ్ళ మృత్యుంజయరావు తదితరులు పాల్గొన్నారు.

# టాలెంట్ టెస్ట్‌లో విజేతలు రెబ్బవరం విద్యార్థులు

**వైరాసూర్యమేజర్ న్యూస్:-**





వైరా ప్రభుత్వ ఉన్నత పాఠశాల లో జరిగిన పరిశ సీతారత్నం మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఈ రోజు వైరా మండల స్థాయి టాలెంట్ టెస్ట్ లో మొదటి, రెండవ,మూడవ బహుమతులను రెబ్బవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థినులు షేక్ జమీనా (మార్కులు 45), తిరుమలదాసు మాధురి( మార్కులు 40),షేక్ సాధియా నాజ్ ( మార్కులు 39) ఈ టాలెంట్ టెస్ట్ గొల్ల పూడి, వైరా ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు విజయబాబు, మాధవరావు ,వైరా ఉన్నత పాఠశాల ఉపాద్యాయులు కృష్ణ,వ్యాయామ ఉపాద్యాయులు కృష్ణ మూర్తి నిర్వహించారు.బహుమతులను వైరా ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాధవరావు, అందజేశారు. రెబ్బవరం ఉ న్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ,వైరా మండల విద్యాధి కారి కొత్తపల్లి వెంకటేశ్వర్లు, ఉపాద్యాయులు వెంకట్రావు,లలిత, శ్రీనివాసులు, నరసింహారావు, దొడ్డా వరప్రసాద్,భవాని, భాగ్యలక్ష్మి,పీడీ చంద్రశేఖర్, సూర్యం, గ్రామ పెద్దలు ,తల్లి దండ్రులు విద్యార్థులను అభినందించారు.

# మిర్చి రైతులను ప్రభుత్వాలు ఆదుకోవాలి

**-కనీస మద్దతు ధర 25 వేలు చెల్లించాలి**

**-సిపిఐ(ఎం) వైరా డివిజన్ కార్యదర్శి భూక్యా వీరభద్రం డిమాండ్**

**-17న రైతు సంఘం ఆధ్వర్యంలో ఖమ్మం మిర్చి మార్కెట్ వద్ద జరుగు మిర్చి రైతుల ధర్నాకు సిపిఐ(ఎం) మద్దతు.**

**వైరాసూర్యమేజర్ న్యూస్:-**



మిర్చి రైతులకు మార్కెట్ లో 25 వేలు కనీస మద్దతు ధర కల్పించి రైతులను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆదుకోవాలని, ఖమ్మంలో మిర్చి బోర్డును ఏర్పాటు చేయాలని సిపిఐ(ఎం) వైరా డివిజన్ కార్యదర్శి భూక్యా వీరభద్రం డిమాండ్ చేశారు. బుధవారం మండల పరిధిలోని అష్ణగుర్తి గ్రామంలోని మిర్చి రైతుల కల్లాలను సిపిఐ(ఎం) నేతలు సుంకర సుధాకర్, తూము సుధాకర్ లతో కలిసి భూక్యా వీరభద్రం పర్యటించారు. మిర్చి రైతులతో మాట్లాడి పెట్టిన పెట్టుబడి, ప్రస్తుత మార్కెట్ లోని ధరల గురించి అడిగి తెలుసుకున్నారు. మార్కెట్లో సరైన రేటు లేక కల్లాలోనే మిర్చి పంటను ఉంచామని, మద్దతు ధర లేకపోతే కుటుంబాలు అప్పులపాలు అవుతుందని, ప్రభుత్వాలు ఆదుకోకపోతే మరణమే శరణం అని రైతులు చిత్తారు వెంకట నర్సయ్య, రామారావు సిపిఎం బృందం ముందు ఆవేదన వ్యక్తం చేశారు. రైతులను ఓదార్చిన అనంతరం భూక్యా వీరభద్రం మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు 25వేల కనీసం మద్దతు ధరను మిర్చి పంటకు నిర్ణయించాలని డిమాండ్ చేశారు. ఖమ్మంలో మిర్చి బోర్డును ఏర్పాటు వెంటనే చేయాలని కోరారు. ఫిబ్రవరి 17న ఖమ్మం మిర్చి మార్కెట్ వద్ద రైతు సంఘం ఆధ్వర్యంలో జరిగే మహాధర్నాకు సిపిఎం పార్టీ సంపూర్ణంగా మద్దతు ఇస్తుందని తెలిపారు. మిర్చి రైతులు అధిక సంఖ్యలో పాల్గొని మిర్చి రైతుల ధర్నాను జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వాలు స్పందించకపోతే అధిక సంఖ్యలో రైతులను సమీకరించి మిర్చి రైతుల పక్షాన నికరంగా పోరాడుతామని తెలిపారు.